## రూ.2 కోట్ల విలువైన ఎర్రచందనం పట్టివేత



2

TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం జూలై 4,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం జూలై 4,2024పేజీలు :8 వెల :రూ

# ఏపీలో అవ్వ తాతల కల నెరవేరింది..

# మరి తెలంగాణలో ఎప్పుడు



**పెన్షన్ పెంపు హామీ కాంగ్రెస్ రాజకీయ స్టంట్ మాత్రమేనా**

**మరి ఎన్నికలైనా ఎందుకు పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని అమలు చేయడంలేదు**

**గత ప్రభుత్వం పై విమర్శలు చేయడంతోనే సరిపెట్టుకుంటుందా**

**మరి అవ్వ తాతల కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నెరవేరుస్తుంది?**




**అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ :**
ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడిచింది.. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీనీ నెరవేర్చుతూ పెరిగిన పెన్షన్ రూ.4 వేలతో పాటు, ఏప్రిల్ నుంచి మూడు నెలల పెంపు రూ.3 వేలతో కలిపి రేపు రూ.7 వేలు అందించారు. దీంతో తిరిగిన పెన్షన్లు తీసుకున్న అవ్వ తాతలు ఎంతగానో మురిసి పోయారు.. ఇదిలా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తుంది.. ఎన్నికల ముందు ఇచ్చిన పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని నేటికీ అమలు చేయలేదు.. 2వేల నుంచి 4 వేల వరకు వృద్ధాప్య పింఛను.. వికలాంగుల పెన్షన్ను 4వేల నుంచి 6వేల వరకు పెంచుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించింది.. దీంతో వృద్ధులు వికలాంగులు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ పెంపు సంగతి అటు ఉంచితే అసలు గత టీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇస్తున్న 2 వేలు రూపాయల పెన్షన్ కూడా సరిగా అందించలేక పోతుందన్న ఆరోపణలు ఎదుర్కొంటుంది రేవంత్ ప్రభుత్వం..

**ఎందుకు పెన్షన్ పెంచడం లేదు**

ఏపీతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరులు చాలా ఎక్కువ.. ఏపీలో మాత్రం ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే ఇచ్చిన హామీల నెరవేర్చుతూ పెన్షన్ పెంపు కార్యక్రమం జరిగింది.. మరి అన్ని ఆదాయం వనరులున్న తెలంగాణలో మాత్రం నేటికీ పెన్షన్ పెంపు కార్యక్రమం నేటికి అమలు కాలేదు.. మరి ఎందుకు అమలు చేయట్లేదు కనీసం సమాధానం కూడా చెప్పని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉంది.. నమ్మి ఓట్లేస్తే చివరికి అవ్వ తాతలనే మోసం చేశారని విమర్శలను ప్రభుత్వం మూట కట్టుకుంటుంది.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ పంపిణీ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది..మిగతా 2 పేజీలో

# ఎవరు తగ్గలే!



## కుదరని ఏకాభిప్రాయం.
## పీ సీ సీ, కేబినెట్ విస్తరణ వాయిదా

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) కొత్త అధ్యక్షుడి ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం వాయిదాపడింది. బుధవారం దిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి కొద్దిసేపు సమావేశమై చర్చించారు. కానీ పీసీసీ అధ్యక్ష పదవి, మంత్రివర్గ విస్తరణపై పెద్దగా చర్చించలేదని తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆషాఢమాసం ప్రారంభమవుతున్నందున మంచిరోజులు లేవని, ఇక పదవుల భర్తీ శ్రావణమాసం వచ్చేదాకా ఉండకపోవచ్చని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. పీసీసీకి, మంత్రి పదవులకు పలువురు పోటీపడుతుండటం, సామాజిక సమీకరణాల లెక్కలు తేలనందున త్వరలో మరోసారి సమావేశం చర్చించాలని అగ్రనేతలు నిర్ణయించారు. జాతీయ అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు బిజీగా ఉన్నందున తెలంగాణలో పదవుల భర్తీపై అధిష్ఠానం పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. ఈ పదవుల కోసం పోటీపడుతున్న పలువురు నేతలు కూడా బుధవారం ఖర్గే నివాసం బయటే ఉన్నారు. ఈ పదవుల కోసం పోటీపడుతున్న పలువురు నేతలు కూడా బుధవారం ఖర్గే నివాసం బయటే ఉన్నారు. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలలో ఒకరికి ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. కానీ ఈ వర్గాల నుంచి నలుగురి మధ్య గట్టి పోటీ ఏర్పడింది. ఎస్సీల నుంచి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎస్టీల్లో ఎంపీ బలరాం నాయక్, బీసీల్లో ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, మధుయాస్కీ పోటీపడుతున్నారు. ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి పార్టీ ఆ పదవి ఎవరికిచ్చినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంటుగా మూడేళ్ల నుంచి పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున తనకే ఇవ్వాలని మహేశ్‌కుమార్ గౌడ్ రెండురోజుల క్రితం ఖర్గేని కలిసి విన్నవించారు. ఇలాగే ఇతర నేతలు కూడా తమ ప్రయత్నాలు గట్టిగా చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడి ఎంపిక ఆధారంగా సామాజిక సమీకరణాల ప్రకారం మంత్రివర్గ విస్తరణ కూడా ముడిపడి ఉన్నందున ఈ రెండింటిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే అగ్రనేతలు సమావేశాన్ని .మిగతా 2 పేజీలో

## ఉద్యోగులు పనివేళలు పాటించాల్సిందే

**సచివాలయంలోని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
తమది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వమే, అలాగని కార్యాలయాలకు ఆలస్యంగా వస్తే ఎలాగంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. సచివాలయంలోని తన మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ విభాగాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్దేశిత సమయానికి 50% సిబ్బంది మాత్రమే విధులకు హాజరైనట్లు గుర్తించి అసహనం వ్యక్తంచేశారు. అందరూ పనివేళలు పాటించాల్సిందేనని స్పష్టంచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ "ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గంపెడాశలతో దూరప్రాంతాల నుంచి వస్తారు. వారికి గత పదేళ్లుగా మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రాలేదు. ఇప్పుడు వారి కష్టాలు తీరాలంటే.మిగతా 2 పేజీలో

# ఏపీలో అవ్వ తాతల కల నెరవేరింది.. మరి తెలంగాణలో వారి కల ఎప్పుడు నెరవేరుతుంది

అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ :
మొదటిపేజీ తరువాయి




ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడిచింది.. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీనీ నెరవేర్చుతూ పెరిగిన పెన్షన్ రూ.4 వేలతో పాటు, ఏప్రిల్ నుంచి మూడు నెలల పెంపు రూ.3 వేలతో కలిపి రేపు రూ.7 వేలు అందించారు. దీంతో తిరిగిన పెన్షన్లు తీసుకున్న అవ్వ తాతలు ఎంతగానో మురిసిపోయారు.. ఇదిలా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తుంది.. ఎన్నికల ముందు ఇచ్చిన పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని నేటికీ అమలు చేయలేదు.. 2వేల నుంచి 4 వేల వరకు వృద్ధాప్య పింఛను.. వికలాంగుల పెన్షన్ను 4వేల నుంచి 6వేల వరకు పెంచుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించింది.. దీంతో వృద్ధులు వికలాంగులు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ పెంపు సంగతి అటు ఉంచితే అసలు గత టీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇస్తున్న 2 వేలు రూపాయల పెన్షన్ కూడా సరిగా అందించలేకపోతుందన్న ఆరోపణలు ఎదుర్కొంటుంది రేవంత్ ప్రభుత్వం..

**ఎందుకు పెన్షన్ పెంచడం లేదు**

ఏపీతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరులు చాలా ఎక్కువ.. ఏపీలో మాత్రం ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే ఇచ్చిన హామీల నెరవేర్చుతూ పెన్షన్ పెంపు కార్యక్రమం జరిగింది.. మరి అన్ని ఆదాయం వనరులున్న తెలంగాణలో మాత్రం నేటికీ పెన్షన్ పెంపు కార్యక్రమం నేటికి అమలు కాలేదు.. మరి ఎందుకు అమలు చేయట్లేదు కనీసం సమాధానం కూడా చెప్పని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉంది.. నమ్మి ఓట్లేస్తే చివరికి అవ్వ తాతలనే మోసం చేశారని విమర్శలను ప్రభుత్వం మూట కట్టుకుంటుంది.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ పంపిణీ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది.. నెలలోని మొదటి రెండు రోజుల్లోనే పింఛన్ పంపిణీ కార్యక్రమం పూర్తి అయ్యేది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పది రోజులు గడుస్తున్నా పింఛన్ అందించలేక పోతుంది.. ఏదైనా ప్రశ్నిస్తే చాలు గత ప్రభుత్వం అంత అప్పులు చేసింది ఇంత అప్పులు చేసింది ఆదాయ వనరులు లేవు అంటూ టిఆర్ఎస్ పై విమర్శలు చేయడంతో సరిపెట్టుకుంటుంది.. మరి విమర్శలు ఎంత కాలం చేస్తూ పోతారు ఇచ్చిన హామీని ఎప్పుడు నెరవేరుస్తారు అంటూ వృద్ధులు వాపోతున్నారు..

**పెన్షన్ పెంపు ప్రకటన ఓట్ల కోసమేనా**

ఎన్నికల్లో గెలిచిన తర్వాత వారం రోజులకు పెన్షన్ పెంపు విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో కోడ్ ముగిసిన తర్వాత అమలు చేస్తామని చెప్పింది.. అంటే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే రేవంత్ ప్రభుత్వం ఆ ప్రకటన చేసింది.. మరి ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగిసింది కదా ఎందుకు అమలు చేయడం లేదు.. దీన్నిబట్టి చూస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి అవ్వ తాతను మోసం చేసేందుకు పెన్షన్ ప్రకటన చేసి ఉంటుందా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హడావిడి ఆర్భాటాలు మాత్రమే తప్ప ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతుంది. ఉద్యోగుల విషయంలోనూ పెన్షన్ విషయంలోనూ వారి నిర్లక్ష్యం పూర్తిగా కనబడుతుంది. నమ్మి ఓట్లు వేసినా నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు, రైతులు ఇప్పుడు తల పట్టుకుంటున్నారు ఎందుకు కాంగ్రెస్ ను గెలిపించుకున్నామా అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుని పెన్షన్, నిరుద్యోగులు, రైతుల విషయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటే ఐదేళ్లు సజావుగా సాగవచ్చు లేదంటే మధ్యలోనే ప్రభుత్వంపై ఓటర్లు తిరగబడే అవకాశం ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మంచి పాలన సాగించాలని ఆశిద్దాం.

# మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక వాయిదా



అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటిపేజీ తరువాయి

పదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) కొత్త అధ్యక్షుడి ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం వాయిదాపడింది. బుధవారం దిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి కొద్దిసేపు సమావేశమై చర్చించారు. కానీ పీసీసీ అధ్యక్ష పదవి, మంత్రివర్గ విస్తరణపై పెద్దగా చర్చించలేదని తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆషాఢమాసం ప్రారంభమవుతున్నందున మంచిరోజులు లేవని, ఇక పదవుల భర్తీ శ్రావణమాసం వచ్చేదాకా ఉండకపోవచ్చని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. పీసీసీకి, మంత్రి పదవులకు పలువురు పోటీపడుతుండటం, సామాజిక సమీకరణాల లెక్కలు తేలనందున త్వరలో మరోసారి సమావేశం చర్చించాలని అగ్రనేతలు నిర్ణయించారు. జాతీయ అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు బిజీగా ఉన్నందున తెలంగాణలో పదవుల భర్తీపై అధిష్ఠానం పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. ఈ పదవుల కోసం పోటీపడుతున్న పలువురు నేతలు కూడా బుధవారం ఖర్గే నివాసం బయటే ఉన్నారు. ఈ పదవుల కోసం పోటీపడుతున్న పలువురు నేతలు కూడా బుధవారం ఖర్గే నివాసం బయటే ఉన్నారు. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలలో ఒకరికి ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. కానీ ఈ వర్గాల నుంచి నలుగురి మధ్య గట్టి పోటీ ఏర్పడింది. ఎస్సీల నుంచి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎస్టీల్లో ఎంపీ బలరాం నాయక్, బీసీల్లో ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, మధుయాస్కీ పోటీపడుతున్నారు. ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి పార్టీ ఆ పదవి ఎవరికిచ్చినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంటుగా మూడేళ్ల నుంచి పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున తనకే ఇవ్వాలని మహేశ్‌కుమార్ గౌడ్ రెండురోజుల క్రితం ఖర్గేని కలిసి విన్నవించారు. ఇలాగే ఇతర నేతలు కూడా తమ ప్రయత్నాలు గట్టిగా చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడి ఎంపిక ఆధారంగా సామాజిక సమీకరణాల ప్రకారం మంత్రివర్గ విస్తరణ కూడా ముడిపడి ఉన్నందున ఈ రెండింటిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే అగ్రనేతలు సమావేశాన్ని వాయిదా వేశారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# రూ.2 కోట్ల విలువైన ఎర్రచందనం పట్టివేత



అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్ జిల్లా పోలీసులు భారీస్థాయిలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.2 కోట్ల వరకు ఉంటుందని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. కడపలో బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై అందిన ముందస్తు సమాచారంతో జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్, సీఐ ఈశ్వరయ్య, సిబ్బంది ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామం వద్ద కాపు కాశారు. అక్కడ నిలిపి ఉన్న ఓ మినీ లారీని అనుమానంతో పరిశీలిస్తుండగా, అందులో ఉన్న స్మగ్లర్లు పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు పట్టుకున్నారు. ఆ వాహనంలో 44 ఎర్రచందనం దుంగలున్నాయి. అక్కడికి సమీపంలోని జగనన్న కాలనీ వైపు నుంచి మరికొంతమంది ఓ ద్విచక్ర వాహనంపై, ట్రాక్టరులో వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. వారిని పట్టుకొని, ట్రాక్టరును పరిశీలించగా.. అందులో 40 ఎర్రచందనం దుంగలున్నాయి. స్థానిక కాలనీకి చెందిన దూదేకుల బాషా ఇంట్లో నిల్వ చేసిన 74 దుంగలను గుర్తించారు. మొత్తం 158 దుంగలు, ఒక మినీలారీ, ఒక ట్రాక్టరు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని.. నలుగురిని అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. అరెస్టైన వారిలో ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తికి చెందిన దూదేకుల బాషా, పింజరి మహమ్మద్ రఫి, అరవోళ్ల రఫి, చెల్లుబోయిన శివసాయిలు ఉన్నారు. పోరుమామిళ్ల, బద్వేలు పరిధి నల్లమల అటవీ ప్రాంతంలో చెట్లను నరికి, వాటిని చెన్నైకి తరలించే సమయంలో నిందితులను పట్టుకున్నామని పేర్కొన్నారు. వీరి వెనక ఉన్న వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని అధికారులు వివరించారు.

# ఉద్యోగులు పనివేళలు పాటించాల్సిందే

## ఆర్ అండ్ బీ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ



అక్షర విజేత తెలంగాణ స్టేట్
మొదటిపేజీ తరువాయి

తమది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వమే, అలాగని కార్యాలయాలకు ఆలస్యంగా వస్తే ఎలాగంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. సచివాలయంలోని తన మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ విభాగాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్దేశిత సమయానికి 50% సిబ్బంది మాత్రమే విధులకు హాజరైనట్లు గుర్తించి అసహనం వ్యక్తంచేశారు. అందరూ పనివేళలు పాటించాల్సిందేనని స్పష్టంచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ “ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గంపెడాశలతో దూరప్రాంతాల నుంచి వస్తారు. వారికి గత పదేళ్లుగా మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రాలేదు. ఇప్పుడు వారి కష్టాలు తీరాలంటే మనం అందుబాటులో ఉండాలి. ప్రజలు మాకే వినతిపత్రాలను సమర్పిస్తున్నా... అంతిమంగా వాటిని పరిష్కరించాల్సింది ఉద్యోగులే. అందుకే పనివేళలు పాటించాల్సిందే” అని స్పష్టంచేశారు. సమయానికి కార్యాలయానికి వచ్చిన వారిని అభినందించారు. వివిధ విభాగాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్దేశిత సమయానికి 50% సిబ్బంది మాత్రమే విధులకు హాజరైనట్లు గుర్తించి అసహనం వ్యక్తంచేశారు. అందరూ పనివేళలు పాటించాల్సిందేనని స్పష్టంచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ “ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గంపెడాశలతో దూరప్రాంతాల నుంచి వస్తారు. వారికి గత పదేళ్లుగా మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రాలేదు. ఇప్పుడు వారి కష్టాలు తీరాలంటే మనం అందుబాటులో ఉండాలి. ప్రజలు మాకే వినతిపత్రాలను సమర్పిస్తున్నా... అంతిమంగా వాటిని పరిష్కరించాల్సింది ఉద్యోగులే. అందుకే పనివేళలు పాటించాల్సిందే” అని స్పష్టంచేశారు. సమయానికి కార్యాలయానికి వచ్చిన వారిని అభినందించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూలై 4,2024

# మృతి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల బ్యూరో: గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని నెట్టెంపాడు ఉప సర్పంచ్ భర్త కురువ గోవిందు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా నెట్టెంపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త హరిజన రంగప్ప మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ , వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , ఆలయం కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# లైన్ క్లియర్ కాంగ్రెస్ పార్టీలోకి గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి.

అక్షర విజేత గద్వాల బ్యూరో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అతి త్వరలో చేరేందుకు తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్టు ఆయన అనుచరులు చెప్తున్నారు జడ్పీ చైర్ పర్సన్ పదవీ కాలం ఉండటంతో వారి పదవిని గౌరవిస్తూ తన నిర్ణయాన్ని గోప్యంగా ఉంచినట్టు సమాచారం..




# గండ్ర దంపతులుకు ఘన సన్మానం.....



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: వరంగల్ జిల్లా జడ్పీచెర్ పెర్సన్ గా ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా హైదరాబాద్ లో శాలువాతో సత్కారించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి మాజీ శాసన సభ సభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి ని మరియు %ఐ% వరంగల్ జిల్లా జడ్పీచెర్ పెర్సన్ ముగింపు సందర్భంగా శ్రీమతి గండ్ర జ్యోతి రెడ్డి ని శాలువాతో సత్కారించి తెలంగాణ రాష్ట్ర లోగోను గండ్ర దంపతులుకు అందించారు..........

# ఆత్మీయ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి జోరుక సదయ్య



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం కొరికిశాల గ్రామానికి చెందిన ఓరుగంటి బ్రహ్మం ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిజడ్పిటిసి జోరుక సదయ్య సర్పంచ్ల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షులు దానబోయిన రాములు

# సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**భూముల అన్యాక్రాంతాన్ని సహించం**

**రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు**

**గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా**

**కొత్త గా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి**

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి**

**వివిధ శాఖల అధికారులతో**

**వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి**

**ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు**



అక్షర విజేత నేలకొండపల్లి

కూసుమంచి: తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మీ చెంతకొస్తారని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జాప్యం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. పలు సూచనలు చేయడంతో పాటు.. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. వివిధ శాఖల వారీగా మంత్రి పొంగులేటి సమీక్షల వివరాలు..ఎంఆర్వోలతో..: పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి భూమి అన్యాక్రాంతం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి సమీక్షలో ఎం ఆర్ ఓ లను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధరణిలో పరిష్కారం కానివి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ శాఖ వారితో..: ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున సాగు లే న్లు, కనెక్షన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి అన్నారు. కామంచికల్, వెంకటగిరి ఏదులాపురం, నేలకొండపల్లి, కొరట్ల గూడెం సబ్స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు. వ్యవసాయ శాఖ: రైతు భరోసా ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ప్రస్తుత సీజన్ కు సంబంధించి విత్తన కొరత లేకుండా చూడాలని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యాలయాలు తనిఖీ చేయండి..: తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేయాలని ఎంపీడీవోలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. సమస్యలు గుర్తించి.. కీలకమైనవి తన దృష్టికి తేవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయించాలని ఆదేశించారు.ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్..:గ్రామాల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, గుంతల సమస్య లేకుండా చూడాలని సూచించారు. నీటిపారుదల శాఖ వారితో..: సాగు కాల్వలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది రానీయవద్దని అన్నారు. అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు..పాఠశాలలు సందర్శించండి..:

తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి.. లోటుపాట్లు గుర్తించాలని ఎంఈఓ లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, అందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు. అంగన్వాడీల సమస్య పరిశీలిస్తా..: 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ అంశం, రిటైర్డ్ అయ్యాక అంగన్వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున అందజేయాలని పలువురు అంగన్వాడీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. కచ్చితంగా ఈ అంశాన్ని పరిశీలిస్తానని అభయమిచ్చారు.

# ప్రమాదవశాత్తు చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ 2లక్షలు బీమా చెక్కులను అందజేసిన ప్రజా ప్రతినిధులు..





అక్షర విజేత గద్వాల బ్యూరో: గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని ఈడుగోని పల్లి గ్రామానికి కీ చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గువ్వల రాముడు రోడ్డు ప్రమాదంలో మరణించారు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం లో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా కింద 2.00.000 లక్షల రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయలు మంజూరు కావడం అయినది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ భర్త రమేష్ నాయుడు నేరుగా ఈడిగోని పల్లి గ్రామానికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గువ్వల రాముడు స్వగృహం నందు భార్య (నామిని) సుజాత కు రెండు లక్షలు రూపాయలు చెక్కును అందజేయడం జరిగినది. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పేద ప్రజలకు అండగా నిలిచారు గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలే లబ్ధి పొందే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ ని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి, గద్వాల్ ఎమ్మెల్యే కి బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, బీచుపల్లి, లక్ష్మీ కాంత్ రెడ్డి, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతులకు కంటి తుడుపు చర్యగా నామమాత్రపు మద్దతు ధరలను ప్రకటించడం సిగ్గుచేటు రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి: స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా రైతులకు ప్రకటించాలని కొమురవెల్లి తహశీల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు నంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిట్టి పెల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 19న 14 పంటలకు మద్దతు ధరలను పెంచుతూ ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది నిర్ణయించిన ధరలు పై ఐదు నుంచి ఏడు శాతం మాత్రమే పెంచారు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 20 నుంచి 22 శాతం పెరిగినవి ఖర్చులను తగ్గించి చూపి దానికి 50 శాతం కలిపి ధరలు ప్రకటించాలని ధరల నిర్ణయక కమిషన్ రికమండేషన్లు ప్రధాని నేతృత్వంలోని క్యాబినెట్ పరిగణలోకి తీసుకొని లేదు పక్కన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తరలహాలో రాష్ట్రంలో ధరలు నిర్ణయిక కమీషన్ సీఏ సీపీ వేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని సీ2o 50 శాతంలపై రైతులకు మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరికీ వానాకాలం పంట సంబంధించి యూరియా ఎరువులు అన్ని అందుబాటులో ఉంచాలని ముందస్తు ప్రణాళిక ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి జిల్లా నాయకులు నీల బిక్షపతి, ఉల్లంపల్లి సాయిలు, దయానంద్, దాసరి చక్రపాణి, గాంధారి శ్రవణాచారి, సార్ల బంధమా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మున్న భాష .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోఎస్ పి. టీ శ్రీనివాస్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన లిఎం ఐ ఎం పార్టీ జిల్లా అధ్యక్షులు మున్నభాష మరియు ఎంఐఎం పార్టీ నాయకులు.జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస రావు ని కలిసి స్వాగతం పలికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలు దొంగతనాలు ఆక్రమ దందాలు ఎలా జరుగుతున్నాయో వివరంగా చెప్పిన జిల్లా అధ్యక్షులు మున్న భాష.వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి.వాటన్నిటిని కట్టడి చేయాలని కోరారు. శ్రద్ధ గా విన్న జిల్లా ఎస్పి టి. శ్రీనివాస రావు .వీటన్నిటిమీద విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటానని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. జిల్లా సెక్రెటరీ ఇమాముద్దీన్మండల అధ్యక్షులు ఎండి రఫీ ఫారూఖ్ పాషా మహబూబ్ జాఫర్ అస్లాం .తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను విడుదల చేసిన జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ఎమ్మెల్యేబాలరాజు





అక్షర విజేత జేలుగుమిల్లి
పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం ఉదయం గోదావరి జలాలను విడుదల చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు. జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు,ఐటిడిఏ పిఓ ఎం. సూర్యతేజ, జంగారెడ్డి గూడెం ఆర్డీవో కె. అద్దయ్య తదితరులు పాల్గొన్నారు
రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

1) నేడు ఒకే రోజు నాలుగు ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనత– మంత్రి నిమ్మల రామానాయుడు
2) తొలిగా పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి ఉదయం 7:27 నిమిషాలకు పూజ చేసి నీటిని విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు
3) పట్టిసీమతోపాటు పురుషోత్తపట్నం, పుష్కర,తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు నీటిని విడుదల చేసిన మంత్రి రామానాయుడు
4) పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు సమస్య పరిష్కారంతోపాటు మొదటి పంట ఖరీఫ్ కు సాగునీరు అందుతుంది– మంత్రి రామానాయుడు
5) పట్టిసీమ నీరు కృష్ణా డెల్టాకు అందించడం ద్వారా శ్రీశైలం నుంచి కృష్ణాకు రావలసిన నీరు రాయలసీమకు మళ్లించడానికి అవకాశం కలుగుతుంది – మంత్రి రామానాయుడు
6) పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాయర్ కి వెళ్లే నీరు స్టీల్ ప్లాంట్ కు, విశాఖకు తాగునీరు అందుతుంది –మంత్రి రామానాయుడు.

## దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్లు మంగళవారం గోవాలో నిర్వహించారు. అధ్యక్షుడిగా నీలా బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా కర్నాటి గోవర్ధన్, తీరందాసు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కుంచకూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా మిరియాల శ్రీనివాసులు,నాల్ల రమేష్, ఉప్పల ఓంకారం,కోశాధికారిగా నేలంటి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కిరాణా అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్షుడు తెలిపారు.

## బారాసకు బాన్సువాడకు సారధి ఎవరు? ఇద్దరి పేర్లు తెరపైకి...

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
బారాస సారథి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోవడంతో, భారత రాష్ట్ర సమితి పార్టీకి బాన్సువాడలో సారథి లేకుండా పోయారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బలమైన నాయకుడు గా ముద్రపడి బాన్స్వాడ నియోజకవర్గంలో బారాస పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. చివరికి బారస పార్టీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించి ఇటీవల కాంగ్రెస్ పార్టీలోకి చేరుకోవడంతో, బాన్స్వాడలో బారాస పార్టీకి నాయకత్వం లోపం ఏర్పడింది. బారసా నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. అటు కాంగ్రెస్కు వెళ్లక, ఇటు భాజపాకు వెళ్లక, భరోసా పార్టీని పట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలు దారి ఎటు అని ఎదురుచూస్తున్నారు. బాన్స్వాడకు బలమైన నాయకుడు వస్తే మళ్లీ బారాసకు పూర్వ వైభవం రానుంది. ఈ దిశగా గులాబీ నేత కేసిఆర్ ప్రయత్నాలు జరుపుతున్నట్లు సమాచారం. 2004లో కాంగ్రెస్ పార్టీ ద్వారా బాన్స్వాడకు వలస వచ్చిన బాజిరెడ్డి గోవర్ధన్, పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించారు. ఆ తర్వాత పోచారం చేతులు ఓటమిపాలై, నిజామాబాద్ కు వెళ్లిపోయారు, కాంగ్రెస్లో కొనసాగుతున్న బాజిరెడ్డి గోవర్ధన్ బారస నాయకులు గాళం వేసి పార్టీలో చేర్చుకొని నిజామాబాద్ గ్రామీణ భార స తరపున టికెట్ ఇచ్చారు. నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్ విజయం సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడకు పంపాలని గులాబీ నేత ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఢీకొని ఏకైక వ్యక్తి బాజిరెడ్డి గోవర్ధన్ రావడం వల్ల ఆయనకు బాన్సువాడ బారస పగ్గాలు అప్పగించడానికి గులాబీ నేత ప్రయత్నాలు జరుపుతున్నారు. బాన్స్వాడ నియోజకవర్గంలో గిరిజన నేత బధ్యానాయక్ ఇప్పటివరకు పోచారం శ్రీనివాస్ రెడ్డితో కల్వకపోవడం, ఏనుగు రవీందర్ రెడ్డి తో కల్వకపోవడం పట్ల గిరిజనులలో మంచి పేరు ఉన్న బధ్య నాయక్ ను బాన్స్వాడ బారస సారథిక నియమించడానికి అధిష్టానం ఆలోచిస్తుంది. బాజిరెడ్డి గోవర్ధన్, బధ్యానాయక్ ఇద్దరు కూడా బలమైన నాయకులే. పోచారం శ్రీనివాస్ రెడ్డి దమ్ము, ధైర్యం పార్టీని నిలబెట్టుకునే శక్తి సామర్థ్యం గల నాయకులు వీరే. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇద్దరిలో ఒకరికి బాన్సువాడ పగ్గాలు అప్పగించడానికి గులాబీ నేత ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

## దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిర ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయాల్సిన వారిని గుర్తించారు. ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలను గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా పరీక్షలు నిర్వహించి వేలాది మందికి కంటి చూపు అందించిందని తెలిపారు. ప్రభాకర్ నిరంజన్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్న ఇసుక బకాసురులు.

**అనుమతులు లేకుండా త్రవ్వకాలు... జీరో దందా**

**అడ్డుకున్న భాజపా నాయకులు...**

**జిల్లా కలెక్టర్ సీరియస్...**



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ఇసుక బకాసుర్లు తమ అక్రమ దందా కోసం గ్రామాలలో కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. అనుమతులు ఒకచోట త్రవ్వకలు మరొకచోట చేస్తూ గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు. కొంతమంది ఇసుక బకాసుర్ లు అధికారుల అండదండలు, పాలకుల సహకారంతో రైతుల భూమిలో ఇసుక మేటలు వేసినవి తొలగిస్తామని అనుమతులు తీసుకొచ్చి, అక్కడ ఇసుక లేకపోవడంతో దర్జాగా మంజీరా నదిలో ఇసుక త్రవ్వకలు జరుపుతున్నారు. అంతేకాకుండా ఎలాంటి వే బిల్లులు లేకుండా బీర్కూర్, అస్కుల్ ఇసుక క్వారీలో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. బీర్కూర్ 2, మూడవ నెంబర్లు ఇసుక త్రవ్వకలు జరపాల్సి ఉండగా ఈ ప్రాంతంలో ఇసుక లేకపోవడంతో మంజీరా నదిలో ఎక్కడ కనిపించినా ఇసుక అక్కడి నుంచి తవ్వకాలు జరుపుతూ ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జీరో దందా కొనసాగిస్తూ కోట్లు దండుకుంటున్నారు. దీనికి అడ్డం వచ్చిన వారిపై పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇది ఇలా ఉండగా బిచ్కుంద మండలం అస్గల్ ఇసుక త్రవ్వకాల కోసం ఇద్దరు రైతుల భూములు మంజీరా నదిలో మునిగిపోయి ఇసుక మేటలు వేశాయని వాటిని తొలగిస్తామని అనుమతులు పొంది, రైతులు ఎంతో కొంత డబ్బులు ఇసుక మాఫియా నుంచి అందుకుని ఇసుక త్రవ్వకలకు అనుమతులు ఇచ్చారు . వాస్తవానికి రైతు పట్టా భూమిలో ఇసుక లేకపోవడంతో, మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాలు జరపడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి రావలసిన రాయల్టీ ఎగ కొట్టడానికి వే బిల్లులు లేకుండా, జీరో దందా సాగిస్తున్నట్లు తెలుసుకున్న బిచ్కుంద భాజపా నాయకులు అక్కడికి చేరుకుని, పరిశీలించగా ఏ ఒక్క లారీకి వే బిల్లులు లేకపోవడంతో బిజెపి మండల నాయకులు విష్ణు రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు, వెంటనే రెవెన్యూ అధికారులు ఐదు లారీలను వే బిల్లులు లేకుండా వెళ్తున్నట్లు గుర్తించారు. ఐదు లారీలను బిచ్కుంద పోలీసులకు అప్పగించారు. రెండు నెలల నుంచి అస్కుల్, బీర్కూర్ మంజీరా నదిలో ఇసుక బకాసురులు చొరబడి సంబంధిత అధికారులు గుప్పెట్లో పెట్టుకొని, కొంతమంది పాలకుల సహకారంతో అక్రమ ఇసుక దందా కు తెర లేపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఇసుక క్వారీ నిర్వాకులపై మండిపడ్డట్టు తెలుస్తుంది. తక్షణం అస్గుల్, బీర్కూర్ ఇసుక క్వారీలను నిలిపివేలంటూ జిల్లా కలెక్టర్ అశ్విన్ సింగ్ వన్ ఆదేశించినట్లు సమాచారం. ప్రస్తుతం మంజీరా నదిలో ఇసుక క్వారీలు మూతపడ్డాయి.






## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరం





అక్షరవిజేత, దేవరకొండ టౌన్

నేడు చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.

అనంతరం జన్మ దిన సంధర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిభిరం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్,సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,వైస్ఎంపీపీ యాది గౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,అంగరేకుల గోవర్ధన్,ఎరుకల వెంకటయ్య గౌడ్,కొండల్,శ్రీనివాస్ రెడ్డి,మాజి జడ్పిటిసిలు హరి నాయక్, రవి నాయక్,ప్రజా ప్రతినిధుల,నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు ను తొలిసారిగా సందర్శించిన గౌరవ జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి .



అక్షర విజేత జీలుగుమిల్లి

వ్యూ పాయింట్ నుండి పోలవరం ప్రాజెక్టు ను కలెక్టర్ తిలకించారు.. అధికారులతో కలిసి ప్రాజెక్టును, అక్కడ ఉన్న పనులను గౌరవ కలెక్టర్ గారు నిశితంగా పరిశీలించారు..ప్రాజెక్టు పనుల పురోగతిపై అక్కడ ఉన్న ఈఈ పీ.వెంకటరమణ,అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నా కలెక్టర్..ప్రాజెక్టు సైట్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మోడల్ గ్యాలరీని తిలకించిన కలెక్టర్ ..కలెక్టర్ వెంట ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె. అద్దయ్య, తహసీల్దార్ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు వున్నారు.

## గొర్రెలపై కుక్కల దాడి



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో గుర్రాల యాదయ్య మేకల దొడ్లే మంగళవారం అర్ధరాత్రి సమయంలో కుక్కలు ఒక్కసారిగా గొర్లపై దాడి చేశాయి.ఈ దాడిలోకుక్కలను చూసి భయపడి పదిహేను మేకలు పారిపోగా గొర్రెల పై దాడి చేసి పది గొర్రెలను చంపేశాయి. యాదయ్య బుధవారం ఉదయం దొడ్డికాడికి రాగానే పది గోర్లు చనిపోయి ఉన్నాయి. వెటర్నరీ డాక్టర్ మౌనిక కు విషయం తెలియజేసారు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారి సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. గుర్రాల యాదయ్యకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చూడాలని పలువురు అధికారులను కోరారు

## తగినన్ని తరగతి గదులు లేకున్నాను 100కు పైగా విద్యార్థులను చేర్చుకున్నాం

**అడ్మిషన్లకై ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించలేదు**

**నా40 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఏ రిమార్కు లేదు**

**ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వైద్యుల రాజు రెడ్డి తన 40 సంవత్సరాల సర్వీసులో ఎటువంటి రిమార్కు లేదని అటువంటి తనపై కొందరు నిరోధర ఆరోపణలు చేయడం బాధించిందని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఎస్సీ విద్యార్థుల అడ్మిషన్లు నిరాకరిస్తున్న ట్లు చేసిన ఆరోపణలను ఖండించారు తాము ప్రవేశ పరీక్షలు నిర్వహించమని అనడం అవాస్తవమని అన్నారు కొందరు తాను అంటే గిట్టని వ్యక్తులు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఒకరిద్దరు మండల స్థాయి ప్రజాప్రతినిధులు సత్యదూరమైన ఆరోపణలు చేశారని 300కు పైగా విద్యార్థులను ఈ పాఠశాలలో తగినన్ని తరగతులు లేవని అయినప్పటికీ ఈ విద్యా సంవత్సరం 100 పైగా హాస్టల్ విద్యార్థుల అడ్మిషన్లు ఇచ్చామని ఇంకనూ ఇస్తున్నామని తెలిపారు పాఠశాలలో అటెండర్ స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తమ సొంత డబ్బులు వెచ్చిస్తూ పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నామని తెలిపారు పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో కొందరు ఆకతాయిలు రాత్రి వేళల్లో మద్యం సేవించి బాటిల్ పగలగొడుతున్నారని నల్లాలు దొంగలిస్తున్నారని పేర్కొన్నారు ఇటువంటి పాఠశాల సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి డీఈవో దృష్టికి తీసుకుపోయామని ప్రజా ప్రతినిధులు పాఠశాల సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపాలని కానీ ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు

## చొప్పదండి పట్టణంలో బిజెపి మహా ధర్నా

**సెంట్రల్ లైటింగ్ పనులు ఆపివేయడం వల్ల పట్టణ వాసులకు ఇబ్బందులు**

**వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రాణాలు కోల్పోతున్నారు**

**సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి**

**వినతి పత్రాలతో ఎన్ని విజ్ఞప్తులు చేసినా కమిషనర్ కు చీమకుట్టినట్టు కూడా లేదు**

**బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**






అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తీ చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఎంపీటీసీలు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కొటేష్, గొల్ల గట్టయ్య , రాజాన్నల రాజు పాల్గొన్నారు ఆనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తి చేసి దాదాపు పని నిలిచి పోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బందిగా మారి మరియు ప్రమాదాలు కూడా జరగుతున్నవని. ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారనీ. ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని. రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహానాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో పట్టణ పట్టణ ప్రజలు వాపోతున్నారు. కావున వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తీ చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, మంద శ్రీరామ్, గుండేటి శివకృష్ణ, తాడురి శివకృష్ణ, అనుకారీ సాయి కృష్ణ,వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, బోడిగే సురేష్, గుర్రం సమరసింహ రెడ్డి, దొంతిసరపు సంపత్,ఎలిగేటి వికాస్, గంగు సంపత్, ఎలిగేటి గంగారాం,స్వర్గం కళ్యాణ్, సాంబమూర్తి ,ఆదిత్య, శ్రీకాంత్, రాజు, పవన్ ,మహేష్, తాటిపల్లి సంతోష్,రాకేష్ పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధానంలో అన్నదానం కార్యక్రమం



అక్షర విజేత కొండపాక

మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. కుకునూరుపల్లి మండల కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పేరుపైన ఏకాదశి మొదులుకొని వచ్చే ద్వాదశి వరకు రోజు మహిళలు అన్నం వన్డే ముందు అమ్మవారి పేరు మీద పిడికెడు బియ్యం తీసి పక్కనపెట్టి ఆ బియ్యాన్ని ద్వాదశినాడు అన్నదానం చేయాలనే సంకల్పంతో ప్రారంభించారు. ఆ బియ్యంతో బుధవారం కుకునూరుపల్లి గ్రామపంచాయతీ వద్ద మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభవర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం కుకునూరు పల్లి గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం ,కార్యవర్గ సభ్యులు,కుకునూరుపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు అధ్యక్షులు కాపర్తి స్రవంతి కార్యవర్గ సభ్యులు మహిళా మణులు ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పలరాజు సెక్రటరీ వేముల శివప్రసాద్ కోశాధికారి కాపర్తి రాజకుమార్ క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగినది

## రామకోటికి భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం గర్వకారం

**కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన రామకోటి**

**ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**



అక్షర విజేత గజ్వేల్ :

ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం పొందిన శుభ సందర్బంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ యాదవరెడ్డి రామకోటి రామరాజుకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నేడు జాతీయ స్థాయిలో భక్తిరత్న గౌరవ పురస్కారం పొంది నేడు తెలంగాణకే భక్తి రంగంలో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. రామ నామమే ప్రాణమని గత 25 సంవత్సరాలనుండి నిర్వీరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తూ వారికి ఆధ్యాత్మి మార్గాన్ని చూపిస్తూ భక్తిరత్న పురస్కారం పొందడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. మరెన్నో పురస్కారాలు పొందాలని కోరారు.


## పోలవరం ప్రాజెక్టు ను తొలిసారిగా సందర్శించిన గౌరవ జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి .



అక్షర విజేత జీలుగుమిల్లి





వ్యూ పాయింట్ నుండి పోలవరం ప్రాజెక్టు ను కలెక్టర్ తిలకించారు.. అధికారులతో కలిసి ప్రాజెక్టును, అక్కడ ఉన్న పనులను గౌరవ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.. ప్రాజెక్టు పనుల పురోగతిపై అక్కడ ఉన్న ఈఈ పీ.వెంకటరమణ,అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నా కలెక్టర్.. ప్రాజెక్టు సైట్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మోడల్ గ్యాలరీని తిలకించిన కలెక్టర్ .. కలెక్టర్ వెంట ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె. అద్దయ్య, తహసీల్దార్ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు వున్నారు.

## నేడు విద్యాసంస్థలు బంద్ కు పిలుపు.

**దేశవ్యాప్తంగా జరిగే కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి**
**యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు**



అక్షర విజేత మరిపెడ:-
కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్ టి ఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జులై 4 న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు శ్రీనిధి స్వప్న రమ్య ఉమారాణి యువరాజు సుమన్ రుపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం ముగిసిన ఎంపీటీసీ జెడ్పిటిసి సభ్యులకు సన్మానం చేసిన మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



అక్షర విజేత నంగునూరు:-
నంగునూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజుతో పదైకాల ముగిస్తున్న ఎంపీటీసీ,జడ్పిటిసి సభ్యులకు మాజీమంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సన్మానం చేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ప్రజలకు సేవ వేయడం సేవ చేసే అదృష్టం రావడం గొప్ప విషయమని ఎంపిటిసిలు జెడ్పిటిసి లు ఐదు సంవత్సరాలపాటు అంకితభావంతో , సేవాదృతంతో పని చేశారని , పదవి లో లేకున్నా అనంతరం కూడా ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేయాలని , రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణాదేవి, జడ్పిటిసి తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రాష్ట్ర రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్లు రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, వి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య వేముల వెంకటరెడ్డి, పలు గ్రామాల ఎంపీటీసీలు, మాజి సర్పంచ్ల విద్యార్థి విభాగం నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు



## నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్ట్రీట్ కాజు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన తరగతి గదిని మరియు కాంపౌండ్ వాల్ ను ప్రారంభించిన గొంగళ్ల రంజిత్ కుమార్

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గట్టు మండలం బల్గేర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని స్ట్రీట్ కాజు మరియు గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదిని మరియు కాంపౌండ్ వాల్ ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గట్టు మండల జడ్పిటిసి బాసు శ్యామల తో కలిసి.ప్రారంభించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదికి మరియు వాల్ కాంపౌండ్ నిర్మాణంకు సహకరించిన ఎన్జీవో సంస్థను, గోకరాజు రంగరాజు విద్యార్థులను అభినందించారు.ఇప్పటికే స్ట్రీట్ కాజు ఎన్జీవో సంస్థ సహకారంతో వీధిలైట్లను మరియు ప్రభుత్వ పాఠశాలలో పలు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు.అదేవిధంగా జడ్పిటిసి బాసు శ్యామల గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు ఆలూరు వెంకట్ రాములు ఆంజనేయులు సురేష్,బత్తలయ్య, నరసింహులు,అహ్మద్, ఆరగిద్ద మల్లేష్,జమ్మన్న,రాయపురం నరసింహులు,శివన్న,తిమ్మప్ప బజారి,రాఘవేంద్ర, తదితరులతోపాటు రంగస్వామి ప్రేమ్ రాజు రాముడు లక్ష్మన్న గోపాల్ బంగి



పరుశరామ్,రమేష్ నాగేష్ మరియు స్ట్రీట్ కాజు సంస్థ ప్రతి నిధులు పవన్ కుమార్, వి.రాజేష్,రోహిత్ బౌలూరి, వినీత మాతృక తదితరులు పాల్గొన్నారు

# గ్రామల అభివృద్ధి విద్య తోనే సాధ్యం






అక్షర విజేత గద్వాల్ బ్యూరో
56 లక్షల తో విద్యారంగానికి బలోపేతం కోసం కృషి నాయకుడు ఎమ్మెల్యే లి నిధులలో పాఠశాల కాంపౌండ్ వాల్ , ఆధునిక భవనం ను కూడా ప్రారంభించిన ఎమ్మెల్యే . ఎంపీపీ నిధులు లో 36 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే .గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని వాయిలకుంట తండా, తారాపురం, ముచ్చోనిపల్లి గ్రామాలలో మండల పరిషత్ లో ఎంపీపీ నిధుల నుండి 36 లక్షల తో నిర్మాణం చేసిన నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి . హాజరయ్యారు.ఎమ్మెల్యే కి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు..36 లక్షల తో ఎంపీపీలో నిధులతో నిర్మాణమైన పాఠశాలలోని అదనపు తరగతిగ లను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి , తరగతి గదులను పరిశీలించిన జరిగినది. అనంతరం గట్టు మండల పరిధిలోని తప్పెట్ల మొర్సు గ్రామంలో పాఠశాల కాంపౌండ్ వాల్, మరియు ఆధునిక భవనం 22 లక్షలతో నిర్మాణం చేసిన భవనము ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .
పాఠశాలలోని టాయిలెట్స్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే .
అనంతరం తప్పెట్ల మొర్సు గ్రామంలో పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సహబంతి భోజనం చేశారు .
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు అభివృద్ధి చెందాలని కేసీఆర్ గారు ఆలోచించి మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొదటి విడత నియోజకవర్గం లో కొన్ని పాఠశాలను ఎంపిక చేసి వాటిలో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలో వలే అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.గతంలో ఈ గ్రామాలలో సరైన పాఠశాల లేక పిల్లలు చదువుకోలేక ఇబ్బందులు పడేవారు కేసీఆర్ నాయకత్వంలో పాఠశాలలను ఏర్పాటు చేసుకొని జరిగింది ప్రతి ఒక్క పిల్లవాడు చదువుకోవాలని ముఖ్య లక్ష్యంతో గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.
అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా ఉచితంగా స్కూల్ యూనిఫామ్ మధ్యాహ్నం భోజనము, క్రీడా ప్రాంగణము, గురుకుల పాఠశాలలను చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజనము హాస్టల్ సౌకర్యము ఇంగ్లీష్ విద్యను అందిస్తూ ప్రవేట్ పాఠశాలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని గొప్ప లక్ష్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలు కూడా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యను అందిస్తూ పిల్లలు బడికి పెద్దలు పనికి అని నినాదాన్ని తెలిపారు.
ప్రతి ఒక్కరు గ్రామాలలో పిల్లలకు బడిలో పంపేయాలి చదువుకోవడం వల్లనే నేటి సమాజంలో చదువు ఉంటేనే జ్ఞానం తెలివి లభిస్తుంది. భవిష్యత్తులో మీ పిల్లలు అత్యంత స్థాయికి ఎదిగి మీకు గ్రామానికి మంచి పేరు ఇచ్చే పైకి విధంగా కృషి చేయడానికి మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.
నన్ను ఆశీర్వదించి మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు....
గ్రామాల అభివృద్ధి కోసం నా వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, %రాజూ% చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ ఆనంద్ గౌడు, రంగస్వామి, పారిజాత, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఇమాన్, మండలం కో ఆప్షన్ నెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు, గద్వాల తిమ్మప్ప ,ఆలూరు రామయ్య శెట్టి, ఆంజనేయులు గౌడ్, మహేశ్వర్ రెడ్డి,చిన్న గోవిందు, జయన్న రామకృష్ణ నాయుడు,రామకృష్ణ నాయుడు, షాద్రిక్ , నర్సింహులు సోమశేఖర్ , ఆంజనేయులు జయన్న , మూణ్య నాయక్ సోమ్లానాయక్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రజా సేవ చేసే భాగ్యం కలగాలి


## ఘనంగా వీడ్కోలు పలికిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంపీపీ ఎంపీటీసీలకు ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీలకు శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ రిజర్వేషన్ లో భాగంగా ఎంపీపీ,జడ్పిటిసి,మహిళలు రాజకీయంగా ఎదగడానికి,సేవ చేయడానికి అవకాశం రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు.అనైతిక కారణాల వలన పదవి కాలం పెంచలేదన్నారు.గత ఐదు సంవత్సరాలు మరిపెడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు అభివృద్ధి పనులు చేశారని,మరో అవకాశం వస్తే ప్రజలకు మళ్లీ సేవ చేసే భాగ్యం కలగాలన్నారు.ప్రజా ప్రతినిధులు లేరనే భావనలో అధికారులు ఉండకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శారద రవీందర్ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవికుమార్,వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి,ఎంపీడీవో రామారావు,ఎంపీ ఓ పూర్ణచందర్ రెడ్డి,ఏపీవో మంగమ్మ,ఏవో వీరా సింగ్, పంచాయతీ ఏఈ శ్రీనివాస్, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, కార్యదర్శిలు ఇంకా తదితరులు పాల్గొని ఘనంగా




వీడ్కోలు పలికారు.ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ మాట్లాడుతూ..మరిపెడ మండల ప్రజలకు ఐదు సంవత్సరాలు సేవ చేసే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.మేము చేసిన అభివృద్ధిలో భాగస్వామ్యమైన ఎంపీటీసీలకు, గ్రామ సర్పంచులకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

విజేత
గురువారం జూలై 4,2024



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION



# ఎంపీపీ శ్రీకళ రాజ వర్ధన్ రెడ్డి కి ఘన సన్మానం.... ఆత్మీయ వీడుకోలు సమావేశం...





అక్షర విజేత /మరికల్ /ధన్వాడ:
పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సభలో మరికల్ మండల ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డికి మరికల్ మండల ఎంపీడీవో పావని శాలువాతో పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ గ్రామాల నాయకులు, ఘనంగా సన్మానించారు. ఈ విషయమై ఎంపీపీ శ్రీకాళ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులకు గణ సన్మానం,....

## - ఎంపీపీ శ్రీకళ రాజవర్ధన్ రెడ్డి...










అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో, బుధవారం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన, ఆత్మీయ వీడ్కోలు సభ కార్యక్రమంలో భాగంగా మరికల్ మండల ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సురేఖ హన్మి రెడ్డిలకు ఎంపీపీ శ్రీకాళరాజ వర్ధన్ రెడ్డి శాలువా పూలమాలలు వేసి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చి సన్మానించారు, అనంతరం ఎంపీటీసీ గోపాల్ ,ఎంపిటిసి సుజాత, కో ఆప్షన్ నెంబర్ మతిన్, మరికల్ మండల వివిధ గ్రామ సర్పంచులను, వేదికపైకి ఆహ్వానించి శాలువా పూల మాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి, ఎంపీడీవో పావని, ఎంపిటిసి గోపాల్ ,ఎంపిటిసి సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు బ నంబరు బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి , ఎన్ సి పిలో ఫిర్యాదు చేయండి: సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు
జోగులాంబ గద్వాల జిల్లా.సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు ప్రజలకు సూచించారు.
బుదవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో ఐజ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు,ఐజ ఎస్సై విజయ్ భాస్కర్ సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటిపివివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే పెండింగ్ బిల్లుల కోసం ఏదైనా ప్రభుత్వ శాఖ వారు ఫోన్ చేసి ఓటిపివివరాలు అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఈమెయిల్ ఎస్ఎంఎస్ ద్వారా గానిద్వారా వచ్చే కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా %ఖూా% , ఇతర క్రికెట్ మ్యాచ్ ల సందర్భంగా యువత డ్రీమ్ లేవెన్ అప్లికేషన్ లో ఇన్వెస్ట్మెంట్ పెట్టీ రెండు టీమ్ లలో బెస్ట్ ఒక టీమ్ను సెలెక్ట్ చేసుకుంటారని వారు ఆడే ర్యాంకు ను బట్టీ తద్వారా పెట్టిన అమౌంట్ కు అదనంగా డబ్బుల వస్తు%శీ%టాయాని ఆ క్రమం లో సైబర్ నేరగాళ్లు అప్లికేషన్ లు పంపించి మేము మంచి టీం ను సెలక్ట్ చేస్తాము అని చెప్పి మన యూజర్ ఐడీ అడుగుతారని అవి మనం ఆశకు పోయి ఇచ్చినట్లు అయితే పలితంగా మన డేటా వాళ్ళకు వెళ్లిపోవడం వాళ్ల డబ్బులు కోల్పోవడం జరుగుతుందని , మరో విధంగా కొరియర్ పేరుతో మన ఫోన్ లకు కాల్ చేసి పోలీసులము అంటూ మీరు పెట్టిన ఆర్డర్ లో డ్రగ్స్ వచ్చాయని కావున మిమ్ములను అరెస్ట్ చేస్తామని లేడంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ కూడా డబ్బులు వేయకుండా లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్థయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మిసో లో ఆన్లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ళు మోసం చేసే ప్రయత్నం చేస్తారని అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రత్యేక చర్యలు
# శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడిలలో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలు గావించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) మామ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి వారికి కావలసిన పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లతో పాటు రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మాంద్యం పిల్లలను గుర్తించి 21 రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్ లను నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మాంద్యం, బదిరుల సౌకర్యార్ధ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతోపాటు పునరావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ గావించారు. ఈ సందర్భంగా పిల్లలకు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ఓ పల్వాన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల కి విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి
# పాఠశాలలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు టై బెల్టు యూనిఫాంల అమ్మకాలు

అజయ్ ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్
అక్షర విజేత,చొప్పదండి:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల బుక్స్ సీజ్ చేయించారుఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో , మదర్ తెరిసా పాఠశాలలో , గీత విద్యాలయం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల కి విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫామ్ లు అమ్ముతున్న విషయం మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా వాటిని సీజ్ చేసి ఎంఈఓ కార్యాలయకి తరలించారు. అలాగే ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు లాభర్జనే ద్వేయంగా దోచుకుంటున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని పాఠశాలల యొక్క గుర్తింపు రద్దు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కోరారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా విద్యా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ విష్ణు, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రాజు నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ నాయకులు వెంకటేష్,అజయ్,శ్రీనివాస్,మహేష్, శ్రీహరి,/మణికంఠ, ఆదర్శ్, అభినయ్,తదితరులు పాల్గొన్నారు.









అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
గురువారం జూలై 4,2024

## మరికల్ మండల సర్వ సభ్య సమావేశం...





అక్షర విజేత :మరికల్/ధన్వాడబీ

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో, మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ శ్రీకళ రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ,ఎంపీడీవో పావని అధ్యక్షతన మరికల్ రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో చేపట్టినటువంటి ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివిధ శాఖల అధికారులు నివేదికను చదివి వినిపించారు, అదేవిధంగ నూతనంగా వచ్చినటువంటి వివిధ గ్రామాల కార్యదర్శులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కార్యక్రమంలో చివరిగా ఎంపీపీ శశికళ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు ఎంపీపీగా తనకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు మరియు ఎంపీటీసీలకు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి ,ప్రజా ప్రతినిధులకు, వివిధ గ్రామాల సర్పంచులకు, వాటి సభ్యులకు, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారి పదవి కాలం ముగింపు సందర్భంగా మరికల్ మండల ఎంపీడీవో పావని శాలువా పూల మాలలతో పూల బొకే తో ఎంపీపీ శ్రీకళ రాజవర్ధన్ రెడ్డిని సన్మానించారు. అనంతరం మరికల్ మండలం కార్యదర్శుల తరఫునుండి కూడా వారికి ఘన సన్మానం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావని, ప్రత్యేక అధికారి నరేందర్ ,జడ్పిటిసి సురేఖ, వైస్ ఎంపీపీ రవికుమార్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, ఎంపిటిసిలు గోపాల్, సుజాత , కో ఆప్షన్ సభ్యులు మతిన్, మరికల్ మండల వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## భూములు,రిజిస్ట్రేషన్ ధరలు పెంచొద్దు
## తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా
## భూములను రిజిస్ట్రేషన్లు చేయాలి



అక్షర విజేత గద్వాల బ్యూరో

కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు

భూములు, రిజిస్ట్రేషన్ రేట్లను పెంచొద్దని సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ పంపిన కొమ్ముల ప్రవీణ్ రాజ్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూముల రేట్లు మరియు రిజిస్ట్రేషన్ రేట్లు పెంచాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి కొమ్ముల ప్రవీణ్ రాజ్ లేఖ రాశారు . ఆ లేఖలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కి దయచేసి భూముల రేట్లు మరియు రిజిస్ట్రేషన్ రేట్లు పెంచొద్దని పెంచడం ద్వారా నిరుపేదలు తీవ్రంగా నష్టపోతారని గత ప్రభుత్వం పరిపాలన చేసిన కేసీఆర్ అమాంతంగా భూముల రేట్లు పెంచి పేదవారికి కాకుండా సినిమా వాళ్లకు,రాజకీయ నాయకులకు, ధనికులకు మేలు చేశారే తప్ప పేదవారికి ఎకరం భూమి కొనే అవకాశం కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు.కాబట్టి భూముల రేట్లు,రిజిస్ట్రేషన్ రేట్లు పెంచి ప్రజలను నష్టపరచోద్దని వారు ఇప్పటికే సమాజంలో చాలా వెనకబడి ఉన్నారని ఇప్పుడు మళ్లీ రిజిస్ట్రేషన్ రేట్లు భూముల రేట్లు పెంచడం ద్వారా వాళ్ళ జీవితాంతం ఒక ఎకరం కూడా కొని రిజిస్ట్రేషన్ చేసుకోక పోతారని కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు.అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా భూములను రిజిస్ట్రేషన్ చేయాలని కొమ్ముల ప్రవీణ్ డిమాండ్ చేశారు. కాబట్టి మీరు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ మరియు భూముల ధరలను పెంచకుండగా పేద ప్రజలకు అండగా ఉండాలని పేద ప్రజల కోసం మీరు పని చేయాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నీల నరసింహలు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందర్నీ చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యం

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**సోషల్ మీడియా సెల్ఫోన్లకు ఎంత దూరం ఉంటే అంత మంచిది**

**టెక్నాలజీని మంచి గురించి ఉపయోగించుకొని ముందుకు సాగాలి**



అక్షర విజేత గజ్వేల్ :

సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబరక్రైమ్ గవర్నమెంట్ .ఇన్ ,నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా బుధవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ హబ్ గర్ల్స్ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలకు సైబర్ నేరగాళ్ళు పాల్పడే ఆర్థిక నేరాలు మరియు ఆర్థికేతరా నేరాలపై అవగాహనా కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదాఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబరక్రైమ్ . గవర్నమెంట్ .ఇన్ , సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా హెచ్ టీ టీ పి ఎస్ /సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న టాస్క్ బేస్డ్ మోసాలుఇన్స్టాగ్రామ్ ఖాతా లను ఫాలో అవుతూ, వాటిని ఓపెన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పంపితే డబ్బులు పంపుతామంటారు.యూ ట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే మీ ఖాతాలో డబ్బులు వేస్తామని నమ్మబలుకుతారు 2హొటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చినందుకు డబ్బులు ఇస్తామని చెబుతుంటారు.సినిమా రివ్యూలకు రేటింగ్ ఇస్తే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని టాస్క్ ఇస్తారు.ఇలాంటి మెసేజ్ లు చూస్తే అనుమానించాల్సిందే ఆన్లైన్లో సైబర్ మోసాలు పెరుగుతున్నందున వీలైనంత వరకు అనుమానాస్పద మెసేజ్లోని లింక్లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.

అడ్డగోలు లాభాలు ఇస్తామని ఊదరగొడుతున్నారంటే అది కచ్చితంగా సైబర్ మోసమని గ్రహించాలి.వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతున్నట్టు గమనిస్తే జాగ్రత్తపడాలిఅపరిచిత వ్యక్తులు ఆన్లైన్లో మనకు పంపే మెసేజ్ లను నమ్మవద్దుఈ కార్యక్రమంలో గర్ల్స్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గోపి, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్ రుక్మిణి, అధ్యాపకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

**గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవు**

**జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి


మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలనీ, గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాలను జిల్లాలో సమూలంగా నిర్మూలించాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్ కుమార్ అన్నారు. బుధవారము వి సి కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలని, ప్రతి ఆంటీ డ్రగ్ కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టల్లో నందు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,. గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాజంలో మరియు విద్యా సంస్థల నందు, మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు అధికారులకు సూచించాలని తెలిపారు. గ్రామాలను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండించినట్లయితే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి చేకూరదని, కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు ప్రయాణిస్తున్నట్లు, వికారాబాద్ జిల్లా లో గంజాయిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు, వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకుంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరిచడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యల పై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. సమావేశం లో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటి డి ఏం అండ్ ఎచ్ ఓ జీవ రాజ్, అబ్కారి శాఖ సుపరింతెన్డేంట్ శ్రీనివాష్ రెడ్డి , సి ఐ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవనే పరమావధిగా అబివృద్ధి చేశాను

**మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా బుధవారంతో ఐదేళ్ల పదవీకాలం ముగింపు**

**ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలు మరువలేనివి**

**ఎంపిపి చిలుక రవీందర్**




అక్షర విజేత,చొప్పదండి:

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రజాసేవ నే పరమౌవదిగా పనిచేయటం జరిగిందని చొప్పదండి ఏంపిపి చిలుక రవీందర్ అన్నారు.బుదవారం తన ఐదేళ్ల పదవికాలం ముగిసిన సంధర్భంగా స్థానిక విలేఖర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని వారు ఇచ్చిన అవకాశాన్ని వారిసేవకు పరిపూర్ణంగా వినియేగించటం సంతృప్తి నిచ్చింది న్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏలాంటి అవినీతి లేకుండా చేయటం జరిగిందని చెప్పారు.ఏంపిటిసిలు సర్పంచ్లు అన్ని శాఖల అధికారులు సహాయక సహాకారం మరువలేనిది అన్నారు.ముఖ్యంగా ఎంపిటిసి సభ్యులతో సమన్వయం తో పనిచేశామని ఐదేళ్ల లో అవిశ్వాసం లేకుండా వారి విశ్వాసం చూరగోనడం సంతోషకరమన్నారు.రూ1.10కోట్లా నిదులతో రైతువేదికలు 90లక్షల నిధులతో స్పింకర్లు.హర్టీకల్చర్ ఆద్వర్యంలో 30లక్షలు. వైద్య ఆరోగ్య శాఖ భావన నిర్మాణాలకు 60లక్షలు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 18.20కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏలాంటి అవినీతి లేకుండా చేయటం జరిగిందని చెప్పారు.ఏంపిటిసిలు సర్పంచ్లు అన్ని శాఖల అధికారులు సహాయక సహాకారం మరువలేనిది అన్నారు.ముఖ్యంగా ఎంపిటిసి సభ్యులతో సమన్వయం తో పనిచేశామని ఐదేళ్ల లో అవిశ్వాసం లేకుండా వారి విశ్వాసం చూరగోనడం సంతోషకరమన్నారు.రూ1.10కోట్లా నిదులతో రైతువేదికలు 90లక్షల నిధులతో స్పింకర్లు.హర్టీకల్చర్ ఆద్వర్యంలో 30లక్షలు. వైద్య ఆరోగ్య శాఖ భావన నిర్మాణాలకు 60లక్షలు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 18.20కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు వమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ శాఖ ద్వారా రూ15కోట్లునిదులు మిషన్ బాగిరథ కింద రూ10కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు విద్యా శాఖ ద్వారారూ 2కోట్లు వివిధ శాఖల ద్వారా మరో రూ15కోట్ల నిధులతో పనులు చేశామన్నారు వేలాదిమంది కి కోత్తగా పించన్లు ఇప్పించడం జరిగిందన్నారు.మండల అబివృద్ధి కి సహకరించిన అదికారులు ప్రజాప్రతినిధులు ప్రాత్రికేయమిత్రులు శ్రేయాబిలాషులు ప్రజలుప్రతిఓక్కరికి కృతజ్ఞతలు తేలియాజేశారుమరో రూ15కోట్ల నిధులతో పనులు చేశామన్నారు వేలాదిమంది కి కోత్తగా పించన్లు ఇప్పించడం జరిగిందన్నారు.మండల అబివృద్ధి కి సహకరించిన అదికారులు ప్రజాప్రతినిధులు ప్రాత్రికేయమిత్రులు శ్రేయాబిలాషులు ప్రజలుప్రతిఓక్కరికి కృతజ్ఞతలు తేలియాజేశారు

9

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
గురువారం జూలై 4,2024

## చారకొండ లో పంచాయతీ భవనం ప్రారంభం

### ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్

### ,చారకొండ గ్రామ ప్రజల కళా సహకారం



అక్షరవిజేత,చారకొండ: చారకొండ మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనం ను స్థానిక మండల నాయకులతో కలిసి జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ ప్రారంభించారు.బుధవారం చారకొండ మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం బాలాజీ సింగ్ మాట్లాడుతూ చారకొండ మండలం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ, ఎంపీడీవో భవనం ఒకే భవనంలో పాలన సాగించేవారు.గ్రామపంచాయతీ అధికారులకు, ఎంపీడీవో అధికారులకు ఇబ్బందిగా ఉండేది ఈరోజునుండి నూతన గ్రామపంచాయతీ భవనంలో అధికారులు పాలన సాగిస్తారని, చారకొండ గ్రామ ప్రజల కల సహకారమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండే విజేందర్ గౌడ్,జూపల్లి వెంకటయ్య యాదవ్,ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్,ఎంపీఓ వెంకటేష్,పి ఆర్ ఎ ఈ మౌనిక, మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఎకరాల సాగుచేసే రైతులకే రైతు బంధు అందించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని తాళ్లరాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్ లో సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం రైతుబంధు పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ కై ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. మండల కేంద్రమైన ఏర్గట్ల సొసైటీ పరిధిలో సొసైటీ అధ్యక్షులు బర్మా నరసయ్య అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ ఆయా సొసైటీ పరిధిలోని రైతులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. 10 ఎకరాల వరకు సాగుచేసే రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు సైతం ఒక ఎకరం నుండి పది ఎకరాలలో భూమి ఉన్నప్రతి రైతుకు అందించాలని రైతులు అభిప్రాయం వెల్లడించడంతో, తాళారాంపూర్ సొసైటీలో, ఏరుగట్ల సొసైటీలో రైతుల అభిప్రాయం మేరకు తీర్మానం చేశారు. మోర్తాడ్ మండలంలోని సెట్ పల్లి గ్రామంలో గల సొసైటీ చైర్మన్ సింగిడి రెడ్డి రాజేశ్వర్ అధ్యక్షతన అదే గ్రామంలో రైతు వేదిక భవనంలో, సెట్పల్లి సొసైటీ పరిధిలోని తోర్తి, దొనకల్, ధర్మోరా, శేట్పల్లి గ్రామాల రైతులతో రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ ప్రత్యేక మహాజన సమావేశం ఈ సమావేశంలోనూ రైతుల అభిప్రాయం మేరకు 10 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుకు రైతు భరోసా అందించాలని తీర్మానం గావించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి పాపయ్య, మానిటరింగ్ అధికారి మంజుల దేవి, సొసైటీ వైస్ చైర్మన్ లు పత్రి సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏ.వో లు అబ్దుల్ మాలిక్, మోర్తాడ్ ఏవో లావణ్య, ఏఈఓ లు సాయి సచిన్, శివాని, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.రైతులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. 10 ఎకరాల వరకు సాగుచేసే రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు సైతం ఒక ఎకరం నుండి పది ఎకరాలలో భూమి ఉన్నప్రతి రైతుకు అందించాలని రైతులు అభిప్రాయం వెల్లడించడంతో, తాళారాంపూర్ సొసైటీలో, ఏరుగట్ల సొసైటీలో రైతుల అభిప్రాయం మేరకు తీర్మానం చేశారు. మోర్తాడ్ మండలంలోని సెట్ పల్లి గ్రామంలో గల సొసైటీ చైర్మన్ సింగిడి రెడ్డి రాజేశ్వర్ అధ్యక్షతన అదే గ్రామంలో రైతు వేదిక భవనంలో, సెట్పల్లి సొసైటీ పరిధిలోని తోర్తి, దొనకల్, ధర్మోరా, శేట్పల్లి గ్రామాల రైతులతో రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ ప్రత్యేక మహాజన సమావేశం ఈ సమావేశంలోనూ రైతుల అభిప్రాయం మేరకు 10 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుకు రైతు భరోసా అందించాలని తీర్మానం గావించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి పాపయ్య, మానిటరింగ్ అధికారి మంజుల దేవి, సొసైటీ వైస్ చైర్మన్ లు పత్రి సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏ.వో లు అబ్దుల్ మాలిక్, మోర్తాడ్ ఏవో లావణ్య, ఏఈఓ లు సాయి సచిన్, శివాని, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని రైతు వేదిక భవనంలో మోర్తాడ్ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోర్తాడ్ మండలంలో సుమారు 45 నుండి 49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మోర్తాడ్ మండల ఎంపీపీ శివ లింగుశ్రీనివాస్, మోర్తాడ్ మండలతాసిల్దార్ సత్యనారాయణ, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, ఉప సర్పంచ్ చౌక్కాయి గంగారెడ్డి, ఎంపీటీసీ రాజ్ పాల్, మాజీ ఎంపీపీ గిర్మాజి గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యవర్గ నాయకులు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మహిళా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రాన్ని గత సీఎం అధోగతి పాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి పథకాలను మాత్రం అనతి కాలంలోనే లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, ఏ.వో. లావణ్య ఏపీఎం ప్రమీల, ఐ సి డి ఎస్ మండల సూపర్వైజర్ ఉషారాణి,



డిప్యూటీ తాసిల్దార్ సుజాత, ఏపిఎం, కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాదిప్రవీణ్, పాలెం కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, వార్డు సభ్యులు జానకి రాములు, బ్రహ్మయ్య, మునీర్, మోర్తాడ్ మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి నజీర్, ఎండి నవీద్, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులుహర్షద్, దళిత నాయకులు డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమాన్న, సందీప్, మండల కిసాన్ కేత్ కాంగ్రెస్అధ్యక్షులు భూత్ పురం మైపాల్, రొక్క మురళి, తీగల సంతోష్, సుధీర్, కాంగ్రెస్ యువజన సంఘాల అధ్యక్షులు తిమ్మాపూర్ రాజశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడు ని సన్మానించిన ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల బ్యూరో
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పర్యటనలో భాగంగా ముచ్చోనిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్రమంలో ముచ్చోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిన్న గోవిందు కుమారుడు ప్రేమ్ రాజ్ ఇటీవలే ప్రభుత్వ రంగంలో నిర్వహించిన పరీక్షలలో విడుదలైన ఫలితాలలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రేమ్ రాజును శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూగట్టు మండలంలో ముచ్చోనిపల్లి గ్రామాలలో మొట్టమొదటి ఉద్యోగం సాధించిన విద్యార్థి ప్రేమ్ రాజుకు హార్దిక శు భాకాంక్షలు.గట్టు మండలంలో గతంలో అక్షరాస్యతలో వెనుకబడి ఉండే ప్రాంతంగా గుర్తింపబడినది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గట్టు మండలంలోని ప్రతి గ్రామంలో విద్యారంగం అభివృద్ధి చెందడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకోవడం వల్ల మంచి ఉద్యోగం సాధించే విధంగా అవకాశం కలుగుతుందని. కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను కచ్చితంగా చదివించాలి గ్రామంలో మన మాజీ సర్పంచ్ చిన్న గోవింద కుమారుడు ప్రేమ్ రాజు కష్టపడి ఇష్టంగా చదివి ప్రభుత్వ రంగాలలో మూడు శాఖలలో రైల్వే పోలీస్ గ్రూప్స్ వంటి ప్రభుత్వ రంగా ఉద్యోగాలను సాధించి గ్రామానికి మంచి పేరు పేరు ప్రతిష్టలు తీసుకోరావడం జరిగింది. ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ప్రతి ఒక్కరు తమ పిల్లలను కూడా ప్రేమ్ రాజు వలె తీర్చిదిద్దాలని కోరారు.భవిష్యత్తులో ఇదేవిధంగా ఈ గ్రామంలోని యువత



ఇంకా పలు రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలం పరిషత్ సర్వ సభ సమావేశంలో హాజరైన ఎమ్మెల్యే

# ఎంపీపీ , జెడ్పీటీసీ ఎంపిటిసి సభ్యులకు వీడ్కోలు ఆత్మీయ సన్మానించిన ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల బ్యూరో
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మరియు పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యాను.ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను 5వ సంవత్సరం పదవి పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే గారు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో 60 ఏళ్ల సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో సాధ్యమైన దని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలకు టాక్టర్ ను కేటాయించడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించాలని అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ని నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీ లో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరపున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.

పదేళ్లలో మల్దకల్ మండలం లో విద్యా వైద్య, రంగాలతో పాటు అన్ని రంగాల్లో కూడా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధి ఎంపీపీ సర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ, అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని ఎప్పుడే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది.ఇదేవిధంగా భవిష్యత్తులో గ్రామాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎంపీపీ గారు మాట్లాడుతూ.....

నా పై ప్రజలు నమ్మకం ఉంచి నాకు ఎంపీటీసీగా గెలిపించి ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీగా ఎన్నిక అయినప్పటి నుండి మండల అభివృద్ధికి ప్రతి గ్రామంలోని అభివృద్ధికి నా వంతుగా మరియు ప్రభుత్వం ఎమ్మెల్యే సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు తోపాటు విద్యా వైద్య పైన ప్రత్యేక దృష్టి తో ఎమ్మెల్యే చొరవతో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అదేవిధంగా గ్రామాలలో పలు అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్స్, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది దీనివల్ల ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.

మండల అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులకు అన్ని వేళలో సహ



సహకారాలు అందిస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు.

భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులకు కూడా అధికారులు ఇదే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సులభమైన పరిపాలన ప్రజలకు అందించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

జెడ్పిటిసి మాట్లాడుతూ .

నన్ను గెలిపించిన ప్రజలందరికీ మేలు చేయాలని ఎమ్మెల్యే సహకారంతో జడ్పీ నిధులతో, గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఏర్పాటు చేసే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది రాకుండా కాపాడుకోవడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, గట్టు ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ వీరన్న, పీ ఏ సి ఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మండలం పార్టీ అధ్యక్షులు వెంటన్న, మాజీ సర్పంచులు, మండలం మాజీ సర్పంచులు అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, చక్రం రెడ్డి, అజయ్, తూం కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, మధు నాయకి నారాయణ, ఆంజనేయులు భాస్కర్ గౌడ్, పరుశురాముడు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి...

### సమాచార హక్కు చట్టం -2005ను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత :మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆర్టీఐ పిసి జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని ,మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ వేసిన కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని , సమాచార హక్కు చట్టం వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా చట్టం నిబంధనలపై అధికారులకు కనీస అవగాహన ఉండటం లేదు. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ కుర్మయ్య,గణేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె పై రైనజీలుగాతో భూసారం పెరుగుతుంది



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పచ్చి రొట్టె పైరు పై, వరి సాగుపై బాల్కొండ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న పలు పంటలను, సాగు విధానాన్ని పరిశీలించి, పంటలు సాగు చేసే రైతులతో ప్రత్యేక సమావేశం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీలుగా, పచ్చి రొట్టె, జనుము విత్తనాలను రైతులకు సబ్సిడీ కింద అందిస్తుందని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చి రొట్టె పై రైనా, జీలుగా వల్ల కలిగే లాభాలను రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. వరిసాగు చేసే రైతులు పొలాల్లో పచ్చి రొట్టె పైరును సాగు చేసుకోవాలని, జిలువ వల్ల గాలిలో నత్రజని, వేర్లర్ల లో స్తిరికరించడం ద్వారా భూమిలో నత్రజని లభ్యం అవుతుందన్నారు. దీంతో రసాయన ఎరువుల 30 శాతం ఆగా జరుగుతుందన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చి రొట్టె పైరైన , జీలుగా ను భూమిలో తొక్కించడం వల్ల 40 నుంచి 60 టన్నుల సేంద్రియ పదార్థం భూమికి దీంతో సూక్ష్మంగా జీవులు పెరిగి, అధిక దిగుబడులు రైతులు అధిక శాతం సాధించవచ్చన్నారు. రైతులు వేసా అధికారుల స్థలాలు సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని, రైతులకు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడులు పొందవచ్చు అని బాల్కొండ వ్యవస్థ శాఖ అధికారి మహేందర్ రెడ్డి రైతులకు వివరించారు. ఈ రైతుల సమావేశంలో ఏ.ఈ.ఓ .నిహారిక. రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి సంక్షేమ సంఘం సమావేశం విజయవంతం

అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు బాల్కొండ మండల కేంద్రమైన తెలంగాణ ఫంక్షన్ హాల్ లో బీ.సీ సంక్షేమ సంఘం మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ బీసీలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికలలో 42 శాతం బీ.సీ లకు రిజర్వేషన్లు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీ.సీ.లకు, కులగన జరిపి వారికి రావలసిన జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీ.సీ లు రాజకీయాలలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే బీ.సీల రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు బీ.సీల.కు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా ఉన్నటువంటి దాసరి మూర్తి తెలంగాణ రాష్ట్రంలో, రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ను నియమించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాయకులందరూ హాజరై దాసరి మూర్తిని ఘనంగా సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలోని నూతన కమిటీలు వేయడం జరిగిందని తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ నుండి బీసీలకు వారి అవసర నిమిత్తం వ్యాపార, వ్యవసాయ,ఆర్థిక ,విద్య లకు తప్పనిసరిగా బ్యాంకులను సబ్సిడీ ఇవ్వాలని తెలియజేశారు. కార్పొరేట్ విద్యా వైద్య లలో ఇష్ట రహితంగా ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రముఖ రాజకీయ నాయకులు, బీ.సీ ల ఆశాజ్యోతి, మాజీ రాష్ట్ర పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ అయినటువంటి ధర్మపురి శ్రీనివాస్ అకాల మరణం పై రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. బీసీల మహాసభ అనంతరం నూతన



మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేయడం జరిగిందని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా నూతన కమిటీలు వేయడం జరిగిందని కమిటీలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా సూరినిడా దశరథ్, నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా సుభాష్ గౌడ్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా బండి మల్లేష్, బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం అధ్యక్షుడిగా చింత గణేష్, ముప్కాల్ మండల అధ్యక్షుడుగా గోపిరాం నియమించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర శ్యామ్, బాల్కొండ నియోజకవర్గం సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బీజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర శ్యామ్, బాల్కొండ నియోజకవర్గం సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బీసీ నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కొనియాడారు.

# పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించిన మహాత్మ జ్యోతిబాపూలే

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ బస్టాండ్ సమీపంలో రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి పక్కనే గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మోర్తాడ్ మండల దళిత సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. సందర్భంగా మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో అగ్రవర్ణాలు తమ వారికి పాఠశాలలను ఏర్పాటు చేసుకుని, దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలను చదువుకు దూరం చేయడమే కాకుండా గ్రామంలోని దూర ప్రాంతంలో నివాసం ఉండేలా, బతుకు భారమై, బుక్కెడు మెతుకుల కోసం, విద్యకు సైతం దూరం కావడంతో, ఈ విషయాన్ని గమనించిన మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా బుధవార్ పేట్ ప్రాంతంలోని అన్నా సాహెబ్ సిమ్ ప్లమ్ కర్ వాడలో 8 మంది బాలికలతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించడంతో, దీంతో అనతి కాలంలోనే 48 మంది పాఠశాలల్లో బాలికలు చేరడం జరిగిందని అంతే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలన్న లక్ష్యంతో భారతదేశంలో 48 పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు పురుషులకు విద్యను అందించిన ఏకైక మహాత్మా జ్యోతిబాపూలే అని వారు కొనియాడారు. భారతదేశంలో ఈరోజు ఉన్నత విద్య అన్ని వర్గాలకు అందుతుందంటే ఆ ఘనత మాత్మ జ్యోతిబాపూ లేదని వారు కొనియాడారు. కార్యక్రమంలోఆ ఘనత మాత్మ జ్యోతిబాపూ లేదని వారు కొనియాడారు. మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లురి రాజారామ్, దశరథ్, బాబురావు, జాంబవ సిమర్, మామిడి గంగాధర్, అంగులి మాలాజి, సామ్రాట్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ,ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం

### మండల ప్రజా పరిషత్ చారకొండ

### పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ,జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్

అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండల కేంద్రం రైతు వేదిక భవనంలో బుధవారం మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీటీసీల పదవి విరమణ సమావేశం ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి అచ్చంపేట శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్,వైస్ ఎంపీపీ నకినమోని బక్కమ్మ జంగయ్య యాదవ్,మండల ప్రాదేశిక సభ్యులు,కో ఆప్షన్ సభ్యులను శాలువులతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ లు ఐదు సంవత్సరాలుగా చారకొండ మండల ప్రజా ప్రతినిధులకు,అధికారులకు, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాదేశిక సభ్యులుగా గ్రామాలలో ప్రజాసేవ తో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించి ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి పనులు చేసి పదవి విరమణ పొందుతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్,నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్,ఎంపీటీసీ లక్ష్మణ్,ఎంపీ ఓ వెంకటేష్,తాసిల్దార్ నాగమణి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్,మండల వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తలారి శేఖర్ జన్మదిన వేడుకలకు నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య హాజరై శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ శేఖర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తలారి శేఖరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నవాబ్పేట్ మండల బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, ఘనపురం ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు మీనెపల్లి శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు, ఎంపీటీసీ యాదయ్య, కుమ్మరిగూడ మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, చించల్పేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి, అధికార ప్రతినిధి యాదగిరి, ఆర్కతల ఉప సర్పంచ్ సంగారెడ్డి,



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఏడుపాయల ఆలయ ఈఓ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డి కృష్ణ ప్రసాద్



అక్షరవిజేత, పాపన్నపేట
శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని మాత ఆలయ కార్యనిర్వాహణ అధికారి గా డి కృష్ణ ప్రసాద్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఏడుపాయల వన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ కార్యాలయంలో ఈఓ గా డి కృష్ణ ప్రసాద్ బాధ్యతలను స్వీకరించి, అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ గా కృష్ణ ప్రసాద్ విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏడుపాయలకు వచ్చారు. గతంలో కృష్ణ ప్రసాద్ ఏడుపాయల ఈఓ గా, మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కూడా పనిచేశారు.

## జెడ్పిటిసి, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు ....
## - ఎంపీపీ శ్రీకళ రాజవర్ధన్ రెడ్డి...





అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
మరికల్/నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో, బుధవారం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన, ఆత్మీయ వీడ్కోలు సభ కార్యక్రమంలో భాగంగా మరికల్ మండల ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సురేఖ హన్మి రెడ్డిలకు ఎంపీపీ శ్రీకాళరాజ వర్ధన్ రెడ్డి శాలువా పూలమాలలు వేసి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చి సన్మానించారు, అనంతరం ఎంపీటీసీ గోపాల్ ,ఎంపిటిసి సుజాత, కో ఆప్షన్ నెంబర్ మతిన్, మరికల్ మండల వివిధ గ్రామ సర్పంచులను, వేదికపైకి ఆహ్వానించి శాలువా పూల మాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి, ఎంపీడీవో పావని, ఎంపిటిసి గోపాల్ ,ఎంపిటిసి సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు బ నంబరు బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## 5న రామాయంపేట మంజీరా ఐటీఐలో జాబేళా.

అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామయ్యపేట మండలం లో హైదరాబాద్ లోని క్యూసేవ్ టెక్నాలజీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో
పనిచేయడానికిగాను ఉద్యోగుల ఎంపికకోసం ఈనెల ఐదున స్థానిక
మంజీరా
ఐటీఐలో జాబేళా నిర్వహిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.
ఐటీఐ
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్. డిజిల్ మెకానిక్ కోర్సులు, డిప్లోమా పూర్తి
చేసినవారు.
ఈ మేళాకు
హాజరుకావాలని వారు సూచించారు. తమ కంపెనీలో
పనిచేయడానికిగాను కనీసం వంద మంది అవసరమవుతారని, ఈ
మేళాలో
వీరిని ఎంపిక చేస్తామని వారు పేర్కొన్నారు. ఇతర వివరాలకు
8639514294
నెంబర్లో సంప్రదించాలని వారు సూచించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





అక్షర విజేత సిద్దిపేట
సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గౌట్ ఇన్ నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి.సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ బుధవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశాల మేరకు (సైబర్ జాగృకత దివాస్) కార్యక్రమంలో భాగంగా పొన్నాల గ్రామ శివార్ ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరగాళ్ళు పాల్పడే ఆర్థిక నేరాలు మరియు ఆర్థికేతరా నేరాలపై అవగాహనా కల్పించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్,డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గౌట్ ఇన్ సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా హెచ్ టి టి పి ఎస్://సైబర్ క్రైమ్. గౌట్ ఇన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.క్రింది సూచనలు పాటించండి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా జాగ్రత్తగా ఉండండి మీ యొక్క క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని మెసేజ్ లేదా కాల్ వస్తే నమ్మకండి. మెసేజ్ లో ఉండే లింక్స్ క్లిక్ చెయ్యకండి, చేస్తే సైబర్ మోసగాళ్ళు ఆ లింక్ ద్వారా మీ యొక్క క్రెడిట్ వివరాలు సేకరించి మీ డబ్బులు కాజేస్తారు.నమ్మదగిన వెబ్సైట్ నుండి మాత్రమే షాపింగ్ చెయ్యండి. ఆన్లైన్ లో తక్కువ ధర కి వస్తున్నాయి అని కొనుగోలు చెయ్యటానికి మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు తెలియజేసి సైబర్ మోసాలకు గురి కాకండి.
క్రెడిట్/డెబిట్ కార్డు స్వైప్ చేసేటపుడు పిన్ ని ఎవరికీ తెలియజేయకండి, మీరే పిన్ ని ఎంటర్ చెయ్యండి.
క్రెడిట్/డెబిట్ కార్డు మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి. కార్డు వివరాలు, పిన్ మరియు ఓటిపి ని ఎవరికీ తెలియజేయకండి.టాస్క్ పేరుతో సైబర్ మోసాలు.సైబర్ నేరగాళ్లు కొన్ని మెసేజ్లు పంపుతూ అందులో పేర్కొన్న టాస్క్ పూర్తి చేస్తే డబ్బులు మీ ఖాతాలో వేస్తామని చెప్పి మోసాలు చేస్తున్నారు.ప్రస్తుతం జరుగుతున్న టాస్క్ బేస్డ్ మోసాలు
ఇన్స్టాగ్రామ్ ఖాతా లను ఫాలో అవుతూ, వాటిని ఓపెన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పంపితే డబ్బులు పంపుతామంటారు.
యూ ట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే మీ ఖాతాలో డబ్బులు వేస్తామని
నమ్మబలుకుతారు.హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చినందుకు డబ్బులు ఇస్తామని చెబుతుంటారు.సినిమా రివ్యూలకు రేటింగ్ ఇస్తే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని టాస్క్ ఇస్తారు.ఇలాంటి మెసేజ్ లు చూస్తే అనుమానించాల్సిందే.ఆన్లైన్లో సైబర్ మోసాలు పెరుగుతున్నందున వీలైనంత వరకు అనుమానాస్పద మెసేజ్లోని లింక్లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.
అడ్డగోలు లాభాలు ఇస్తామని ఊదరగొడుతున్నారంటే అది కచ్చితంగా సైబర్ మోసమని గ్రహించాలి.వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతున్నట్టు గమనిస్తే జాగ్రత్తపడాలి..అపరిచిత వ్యక్తులు ఆన్లైన్లో మనకు పంపే మెసేజ్ లను నమ్మవద్దు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయి అని చెప్తే నమ్మకండి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తున్నారు అంటే మీరు డబ్బులు పంపిస్తున్నారని అర్థం. మీకు డబ్బులు రావటానికి యూపీఐ పిన్ ఎంటర్ చెయ్యవలసిన అవసరం లేదని గుర్తుంచుకోండి.
అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేసి మీ బ్యాంకు వివరాలు తెలియజేయకండి. కస్టమర్ కేర్ సంస్థ వారు ఫోన్ ద్వార గాని మెసేజ్ ద్వార గాని మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ని అడగరని గుర్తుంచుకోండి.అపరిచిత వ్యక్తులు మాటలు నమ్మి ఎలాంటి యాప్స్ ని మీ ఫోన్ నందు ఇన్స్టాల్ చెయ్యకండి. అలాంటి యాప్స్ ఉపయోగించి మీ యొక్క బ్యాంకు వివరాలు సేకరించి, మీ డబ్బులు కాజేస్తారు.
కస్టమర్ కేర్ నెంబర్లను సంబంధిత వెబ్ సైట్/ యాప్ నుండి మాత్రమే తీసుకోండి. గూగుల్ నందు వెతికి, నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లకి కాల్ చేసి వాళ్ళు చెప్పింది చేసి మోసపోకండి.

## రామాయంపేట: శిలాఫలకాలికే పరిమితమైన అభివృద్ధి !



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైంది. గత ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల కింద రూ.25 కోట్లు, ప్రభుత్వం తరపున 20 కోట్లు మంజూరు చేసింది. అందులో భాగంగా మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ అవి నూతన ప్రభుత్వంలో నిధులు నిలిచిపోవడంతో అభివృద్ధి కుంటుపడింది.

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన ఏడుపాయల ఈవో కృష్ణ ప్రసాద్



అక్షరవిజేత, పాపన్నపేట
ఏడుపాయల వన దుర్గాభవాని మాత ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ ) గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు ఈవో కృష్ణ ప్రసాద్ శాలువా కప్పి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈఓ వెంట ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులున్నారు.

## జూపల్లి లో వైస్ ఎంపీపీ,కో ఆప్షన్ సభ్యుల కు సన్మానం
## కాంగ్రెస్ జిల్లా నాయకులు ముస్తఫా ముజ్జీ బాయ్ ఆధ్వర్యంలో




అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం జూపల్లి గ్రామ ఎంపీటీసీ చారకొండ మండల వైస్ ఎంపీపీ నకినమోని బక్కమ్మ జంగయ్య యాదవ్, కుమారుడు వెంకటయ్య యాదవ్,మండల కో ఆప్షన్ మెంబర్ సలీం లను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జూపల్లి ముజ్జి బాయ్ అనుచరులతో చారకొండలో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి తో పదవీ కాలము పూర్తి అవ్వడంతో వైస్ ఎంపీపీ,కో ఆప్షన్ పదవి విరమణ పొందుతున్నందుకు,మీరు జూపల్లి గ్రామానికి,చారకొండ మండలానికి చేసిన అభివృద్ధి పనులు,సేవాలకి చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాం.భవిష్యత్తు లో మరిన్ని బాధ్యతలు చేపట్టి సేవలు అందించాలని మన్సాస్ఫూర్తి గా కోరుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా%శీ%.ఈ సందర్భంగా వారిని సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో రామచంద్ర,మెకానిక్ జంగయ్య,సుల్తాన్, దేవేందర్,లింగం,ఎండి సిరాజ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూలై 4,2024
హైదరాబాద్

## నీట్ లో ర్యాంకర్ కు సన్మానం...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడబీ
మరికల్ : స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకొన- 2021 -22 బ్యాచ్ కు చెందిన వి రోహిత్ ఐఐటీ రాజేంద్రనగర్ గిరిజన జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్ లో 720 మార్కులకు గాను 516 మార్కులు సాధించి నీటిలో 2375 ర్యాంకును సాధించినందుకు గాను ఈరోజు గురుకులంలో విద్యార్థికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారామ్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు హౌస్ మాస్టర్ కృష్ణయ్య పిడి డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా పెంచాల శ్రీనివాస్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ గా పెంచాల శ్రీనివాస్ నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ నియమక పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా పెంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, తనని జిల్లా వైస్ చైర్మన్ గా నియమించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో, సంస్థ అభివృద్ధికై నిరంతరం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకి సహకరించిన జిల్లా, రాష్ట్ర కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ 12 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం వేల్పూర్ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేల్పూర్ మండలంలో 12 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తాసిల్దార్ డి.సరిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, రాము, రాజేందర్, మల్లేష్, రమణ, దామోదర్ గౌడ్, నరేందర్, చరణ్, బద్దం గంగారాం, భగవాన్ దాస్, మల్లారెడ్డి, ప్రవీణ్, నరేష్, పద్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకొండ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

అక్షరవిజేత,

దేవరకొండటౌన్ దేవరకొండ నియోజకవర్గం లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ అభివృద్ధి ప్రదాత దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదిన సందర్భంగా ఆయన ఫోటో ప్రేమ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తన ఫోటో ప్రేమని చూపుతో శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేశ్వర్లు వారి వెంట ఇంజమూరి లక్ష్మణ్ పులిజాల శివ వింజమూరు సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎంపిపి సభ్యుల పదవి కాలం గడువు ముగియడంతో ఆత్మీయ సన్మానం

అక్షర విజేత, మోర్తాడ్ :


బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్, కమ్మర్పల్లి, బాల్కొండ, భీంగల్, ఎర్గట్ల, మెండోరా, ముప్కాల్, మండలాల కేంద్రాల్లో మండల పరిషత్ సభ్యుల పదవీకాలం నేటితో ముగియడంతో వివిధ మండల శాఖల అధికారులు మండల పరిషత్ సభ్యుల కు ఆత్మీయ సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. మోర్తాడ్ మండల ఎంపీపీ శివ లింగు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, ఎంపీటీసీలు రాజ్పాల్, రాత్రి శాస్త్రీ, దేవతి అశోక్, లావణ్య సుధాకర్, డాక్టర్ శ్రీనివాస్, వడ్డట్ , దోన్ పాల్ ఎంపీటీసీ, పలు గ్రామాల ఎంపీటీసీలు, కమ్మర్ పెల్లి మండల ఎంపీపీ గౌతమి సుమన్, వైస్ ఎంపీపీ శేఖర్, మోర్తాడ్ మండల జెడ్పిటిసి బద్దం రవి, కమ్మర్ పెల్లి మండల జడ్పిటిసి రాధా రాజా గౌడ్, ముప్కాల్ మండల ఎంపీపీ పద్మ వెంకటరెడ్డి, జడ్పిటిసి నరసారెడ్డి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, ఏరుగట్ల మండల ఎంపీపీ ఉపేంద్ర, వైస్ ఎంపీపీ లావణ్య, జడ్పిటిసి, ఎయిర్ గట్ల మండల వివిధ గ్రామాల ఎంపీటీసీలు ఆడెం గంగాధర్, వివిధ మండలాల ఎంపీటీసీ సభ్యులు సైతం ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమానికి విచ్చేశారు. పదవి విరమణ చేస్తున్న వివిధ మండలాల ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు, ఎంపిటిసి సభ్యులకు, ఆయా మండలాల కో ఆప్షన్ సభ్యులకు ఆయా మండలాల తాసిల్దారు, మండల పరిషత్ అధికారులు, ఆయా మండలాల ఏ.పి.వో.లు, ఆయా మండలాల ఏ.పీ.ఎం.లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకెపి ఏపిఎంలు, సీసీలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయా మండలాల అంగన్వాడి సూపర్వైజర్లు, పాలు వివిధ శాఖల అధికారులు పదవి విరమణ పొందిన ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు, ఎంపీటీసీలకు, మండలాలా కో ఆప్షన్ సభ్యులకు వివిధ శాఖల మండల అధికారులు పూలమాలలు వేసి, సాల్వాలు కప్పి, ఆత్మీయ సన్మాన కార్యక్రమాలను ఘనంగా ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన మండల పరిషత్ సభ్యులు సైతం వివిధ శాఖల అధికారులను శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఐదేళ్లలో గ్రామాలలో ప్రజలకు మంచి పాలన అందించాం.

**ఎంపీటీసీల పదవీ విరమణ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు.**

**ఆత్మీయ సమ్మేళనం సమావేశం లో ఎంపీటీసీ సభ్యులు తెలిపారు.**

**పదవి విరమణ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు.**



అక్షర విజేత.రామయంపేట
గడిచిన ఐదు సంవత్సరాలు సంతోషంగా గ్రామాలలో ప్రజలకు మంచి సుపారి పాలన అందించడం జరిగిందని రామాయంపేట మండల అధ్యక్షుడు నర్సింగ్ పేట బిక్షపతి తో పాటు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తెలిపారు. బుధవారం రామాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బిక్షపతి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. నిధులు పుష్కలంగా రావడంతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఎంపీటీసీ సభ్యులకు సైతం గ్రామాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తాము చేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిల్లులు రావడంలేదని వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ తో పాటు ఎంపీటీసీ సభ్యులను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మెమొంటో ఇచ్చి సన్మానం చేశారు. గడిచిన కాలాన్ని నెమరువేశారు. ఈ సందర్భంగా రామాయంపేట మండలంలో లక్ష్మాపూర్ తోనిగండ్ల ఎంపీటీసీ సభ్యుడు మల్లన్న గారి నాగులు ఒకే ఒక ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ కావడంతో ఆయనను టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, ఓబిసి సెల్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఇంజనీర్ కుమార్, కుమార్ సాగర్, అల్లాడి వెంకటేశం, దోమకొండ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెండు విడుదలగా నాగులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ తో పాటు ఎంపీటీసీ సభ్యులను గ్రామ పంచాయతీ సెక్రటరీలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది సైతం వారిని ఘనంగా సన్మానించారు.ఇంజనీర్ కుమార్, కుమార్ సాగర్, అల్లాడి వెంకటేశం, దోమకొండ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెండు విడుదలగా నాగులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ తో పాటు ఎంపీటీసీ సభ్యులను గ్రామ పంచాయతీ సెక్రటరీలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది సైతం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా లక్ష సంతకాల సేకరణ ఉద్యమం



అక్షర విజేత వాజేడు
నే తకాని కుల సమస్యల పరిష్కారంమే లక్ష్యంగా తెలంగాణ నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ పిలుపుమేరకు బాసర నుండి భద్రాచలం వరకు శతాబ్దాలుగా నివాసం ఉంటూ దొడ్డు దారంతో బట్టలు నేయడమే వృత్తిగా బతుకుతున్ననెతాకాని ప్రజానీకం బహుళ కంపెనీలు రెడీమేడ్ బట్టలు తయారీ రంగాన్ని భారత్ కూ తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో కూడా విస్తరించడంతో నేత బట్టలకు గిరాకీ తగ్గి నేతకాని చేతి వృత్తి అంతరించి పోయింది నేతకాని జాతి నివసిస్తున్న ప్రాంతంలో ఇతర జాతుల తోటి సత్సంబంధాలు కలిగి ఉంది గిరిజన తెగల తోటి కలిసిమెలిసి జీవిస్తూ నేత వృత్తి అంతరించి పోవడంతో పోడు వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న నేతకాని జాతి సమస్యలుపరిష్కరించాలి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో సమానంగా హక్కులు కల్పించాలని పోడు భూమికి గిరిజనులతో సమానంగా పట్టాలు ఇవ్వాలని నేతకాని కులానికి ఏర్పాటు చేస్తానన్న కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని హైదరాబాద్ నగరంలో అన్ని కుల సంఘాలకు ఏ విధంగా అయితే కుల భవనాలు నిర్మించారో అదేవిధంగా నేతకానికి కులానికి కూడా కుల కుల భవనం నిర్మించి మా యొక్క హక్కులను కాపాడాలని తలపెట్టిన లక్ష్య సంతకాల సేకరణలో భాగంగా ఈరోజు ములుగు జిల్లా వాజేడు మండలం అయ్యవారిపేట గ్రామంలో నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కావిరి నరసింహారావు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జోరుగా ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత కుమ్మరి మోహన్రావు కావిరి పాపారావు కుమ్మరి లక్ష్మయ్య కావిరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.

అక్షర విజేత. రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బుధవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మున్సిపాలిటీ కి గత ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేయగా,10.8 కోట్ల రూపాయల టెండర్లు పనులు పూర్తయ్యాయని,మరో 9.2 కోట్ల పనులు టెండర్లు పూర్తి చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే టెండర్లు పూర్తి చేస్తామని తెలిపారు.

## ఎవరికి ముడుపులు అందించవద్దు



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిధుల చెక్కులను ముఖ్యమంత్రి అన్ని నియోజకవర్గాలకు అందజేశారని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ రోజున కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెప్పులను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో, తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిపొందిన మహిళలు నేరుగా చెక్కులను తీసుకోవాలని, బాల్కొండ నియోజకవర్గంలో ఎవరైనా సరే, ఏ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు గాని, అధికారులు గాని లబ్ధిదారుల నుండి ముడుపులు అడిగితే తన దృష్టికి తీసుకొస్తే ముడుపులు తీసుకున్న వారిపై, ముడుపులుడు అడిగిన వారిపై చర్యలు తీసుకుంటానని, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుండి ముడుపులు లేకుండా, మూడుపులు, పైరవీలకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అందించడమే తన లక్ష్యమని, ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు సైతం ముడుపుల విషయం తన దృష్టికి తీసుకువచ్చి, ముడుపులు లేని, పైరవీలకు తావు ఇవ్వకుండా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తనకు లబ్ధిదారులు సహకరిస్తే తాను మరింత తన వంతు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయాల మేరకు, ఆకాంక్ష మేరకు కృషి చేస్తానని అన్నారు.

## సొంతగూటికి చేరిన లోవ దేవస్థానం చైర్మన్ అచ్చియ్యనాయుడు.



అక్షర విజేత కోటనందూరు.
సీనియర్ నేత లోవ దేవస్థానం ఛైర్మెన్ గొర్లి అచ్చియ్య నాయుడు సొంతగూటికి చేరారు.యనమలకు 1983 బ్యాచ్ కు చెందిన అచ్చియ్య నాయుడు సుదీర్ఘకాలం పాటు తెలుగు దేశం పార్టీకి విశేష సేవలు అందించి రెండు పర్యాయాలు మండల ప్రెసిడెంట్ గా కొనసాగారు.కోటనందూరు మండలం, జగన్నాధపురం గ్రామానికి చెందిన ఈయన అనివార్య కారణాల వల్ల పార్టీకి దూరమయినాయనమలకు వీరాభిమానే.మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అచ్చియ్యనాయుడు స్వంత గూటికి చేరారు.ఈయనకు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీలోకి ఆహ్వానించారు. తుని రాజకీయ జీవితం ఆరంభంలో వెన్ను దన్నుగా నిలిచిన నాయకుల సేవలను ఒక సారిగుర్తు చేసుకున్నారు. అనుకోని పరిస్థితుల్లో పార్టీకిదూరమైనా వారిని తిరిగి దరికి చేర్చుకుని తాను అజాత శత్రువు అనిఅనిపించుకున్నారు.

## పెన్షన్లు ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యం.



అక్షర విజేత కోటనందూరు.
వృద్ధాప్య, వికలాంగుల, వితంతు పెన్షన్లు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఉన్న పెన్షన్లు అందని లబ్ధిదారులు ఎంపీడీవో ముందు అన్నారు. జులై ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు తీసుకుని ఆనందపడుతుంటే వైఎస్ఆర్సిపి సానుభూతిపరులనే నెపంతో మాకు పెన్షన్ లు ఇవ్వకుండా ఆపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, లక్ష్మీదేవి పేట గ్రామంలో సుమారు 19 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు ఇవ్వడానికి సచివాలయ సిబ్బంది నిరాకరించి, రెండు రోజులు వారి చుట్టూ తిప్పుకున్నారని రెండు రోజుల అనంతరం సైట్ క్లోజ్ అయిందని అన్నారని అన్నారు. ఈరోజు కోటనందూరు ఎంపీపీ లగుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ నగేష్ లతో కలిసి బాధితులు ఎంపీడీవో జయ మాధవికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షన్ వస్తే గాని బ్రతకలేని ముసలి వాళ్లకు పెన్షన్ రాకుండా చేయడం చాలా దారుణమని, రెండు రోజులపాటు చుట్టూ తిప్పుకొని తెలుగుదేశం జనసేన నాయకులు వల్ల ఇవ్వలేకపోతున్నామని అన్నారని, గౌరవనీయులైన ఎమ్మెల్యే గారు ఇలాంటి పేదవారిని చూసి మానవతా దృక్పథంతో ఆలోచించి వీరికి రెండు రోజుల్లో పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో జయం మాధవిని వివరణ కోరగా పైనుండి ఒత్తిడి వలన పెన్షన్లు ఇవ్వలేకపోయామని, మండల వ్యాప్తంగా 44 మంది లబ్ధిదారులు ఉన్నారని, మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని పై అధికారులకు నివేదిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల చినబాబు, వైస్ ఎంపీపీ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ, సర్పంచులు శివలక్ష్మి దొరబాబు, తుమ్మల నాగేష్, సుర్ల రాంబాబు, ఎంపీటీసీ మల్లంపల్లి సునీత ప్రకాష్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు



అక్షర విజేత అశ్వారావుపేట
అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల .శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి పురికొలిపిన దళిత వ్యతిరేకి అధికారి సీఐ జితేందర్ రెడ్డి మరియు నలుగురు కానిస్టేబుల్ పై విచారణ జరిపి సర్వీస్ రిమూవ్ చేసి ఎస్సీ ,ఎస్టీ కేసులు నమోదు చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీరాముల. శ్రీనివాస్ అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి మరియు ఆ స్టేషన్లో ఉన్నటువంటి నలుగురు కానిస్టేబుళ్ళు తనని ఉద్యోగారీత్యా కుల దూరంగారంతో అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసి, అవమానాలకు గురిచేసి, ఎస్సై స్థాయి అధికారిని కుల దృహంకారం మరియు ప్రాంతీయత భేదంతో కానిస్టేబుల్ సైతం పై అధికారి అయినటువంటి సిఐ జితేందర్ రెడ్డి ప్రోత్బలంతో కనీస మర్యాదలు లేకుండా ఎన్నో విధాలుగా అవమానింపజేసి ఈ అవమానం తట్టుకోలేక తనను ఇబ్బందులు గురి చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోమని ఎస్సై స్వయంగా వెళ్లి ఎస్పీ ని ప్రాధేయపడ్డ శాఖా పరంగా తనకు ఏ విధమైనటువంటి న్యాయం జరగకపోయేసరికి చివరికి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కావున మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీని కలిసి ఎస్ఐ శ్రీరాముల. శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం కు బాధ్యులైన సీఐ జితేందర్ రెడ్డి మరియు నలుగురు కానిస్టేబుల్ పై తక్షణమే విచారణ జరిపి వారిని సర్వీసు రిమూవ్ చేసి వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అదేవిధంగా ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ సెల్ ఫోన్ లో తను ఆత్మహత్య చేసుకుంటూ గల కారణాలను తల సెల్ఫోన్లో వివరించినట్లు తెలిసినది ఆ యొక్క సెల్ ఫోను ఎవరైతే తనను ఆత్మహత్యాయత్నం కు కారకులైన సీఐ జితేందర్ రెడ్డి దగ్గర ఉన్నదని అసలు ఫోను వెంటనే పోలీసులు స్వాధీనం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు మద్దెల శివ కుమార్ , మాల మహానాడు నాయకులు పీక. కృష్ణ , ఎమ్మార్పీఎస్ నాయకులు మంద. హనుమంతు, కనుకుంట్ల. శ్రీనివాస్ తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల అప్పుడే రాజకీయాలు,చేయాలి

### పదవిలో ఉన్నా లేకున్నా ఎవరైనా సరే ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా- పొన్నం ప్రభాకర్

### ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి సన్మానించిన మంత్రి పొన్నం





అక్షర విజేత: చిగురుమామిడి:
చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయం లో మండల పరిషత్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పలువురు సభ్యులు తమ పనితీరును వివరిస్తూనే తమకు రాజకీయ అనుభవం లేకున్నా రాణించామని చెప్పుకొచ్చారు. కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ చిహ్నం స్తూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆత్మీయ సన్మాన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఐదేళ్లపాలన ఉగాది పచ్చడిలాగా కొంత తీయగా.. చేదుగా ఉండవచ్చని, మండలాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ ఓ కుటుంబంలా పనిచేశారని పేర్కొన్నారు. గెలిచినప్పటి నుంచి అందరికీ అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. మండలం అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. చిగురుమామిడి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల సమయం లోనే రాజకీయాలు అని మిగతా అన్ని రోజులలో ప్రజా సమస్యలు ముఖ్యం అని అన్నారు.తను ఎన్ఎస్యుఐ నాయకుడిగా పనిచేశానని, విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోతుంటే అవకాశాలు కూడా అలాగే వస్తాయన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా ఎవరైనా సరే ఏ సమస్య ఉన్నా. తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని వెల్లడించారు. పార్లమెంట్లో చర్చ యుద్ధంలా సాగుతాయని, సెంట్రల్ హాల్లో మాత్రం ప్రతిపక్షంతోపాటు విపక్షాలు కూడా కలిసి మాట్లాడుకుంటారని, అదే ప్రజాస్వామ్యం అని వెల్లడించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు వ్యవసాయంలో ఇబ్బందులు తెలుసని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తానని వివరించారు. ఇప్పటికే చిగురుమామిడి మండలంలో సర్వే జరుగుతోందని, రైతులు సహకరించాలని కోరారు.

**ఉద్యోగానికి గురైన ఎంపీపీ కొత్త వినిత**

ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ఉద్వేగానికి గురయ్యారు. తన భర్త కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో ఎంపీపీగా మండల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. తనకు గతంలో ఎలాంటి రాజకీయ అనుభవం లేకున్నా వెన్నంటి ప్రోత్సహించారని, ఆయన సూచనలు, సలహాలతోనే ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లానని గుర్తు చేశారు. తన భర్త ఏళ్ల తరబడి రాజకీయాల్లో ఉన్నా ఎలాంటి పదవులూ ఆశించలేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నారని, తాను కూడా ఆయన అడుగుజాడల్లో నడిచి వచ్చిన అవకాశాన్ని ప్రజల కోసమే వెచ్చించానని పేర్కొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ నరేందర్, ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు వివిధ పార్టీల నాయకులు,విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ఎమ్మెల్యే జారే

## వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (అక్షర విజేత)
అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం ఫారెస్ట్ ప్లాంటేషన్లో స్థానిక విద్యార్థులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనంతరం విద్యార్థులకు మొక్కలపై అవగాహన కోసం క్విజ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి వివిధ రకాల మొక్కలను గుర్తించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మొక్కల పెంపకం వలన స్వచ్ఛమైన గాలి, మనుషులకు కావలసినటువంటి ఆక్సిజన్ లభిస్తుందని, మొక్కల వలన ప్రకృతి ఎంతో అందంగా ఆహ్లాదకరంగా ఉంటుందని, అడవుల వలన వర్షాలు సమృద్ధిగా కురవడం తద్వారా పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని, అలాగే అడవి జంతువులకు కూడా అంతరించిపోతున్న అడవులకు దీటుగా మొక్కలు పెంచి భావితరాల వారికి ప్రాణదాతలుగా నిలవాలని పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే అడవులు చాలా అవసరమని తెలిపి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి జాగ్రత్తగా సంరక్షించి భావితరాలకు అందించాలని తెలియజేసారు.. ఈ



కార్యక్రమం లో, మండల నాయకులు జూపల్లి రమేష్ తుమ్మ రాంబాబు మొగళ్ళపు చెన్నకేశవరావు జూపల్లి ప్రమోద్ చిన్నంశెట్టి సత్యనారాయణ వేముల భారతి ఫారెస్ట్ అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




విజేత
గురువారం జూలై 4,2024
హైదరాబాద్

## కోటనందూరు నాన్ భవిత కేంద్రం లో ఫిజియోథెరపీ.....



అక్షర విజేత కోటనందూరు
ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. వారి అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు చేయించారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న థెరపీ సర్వీసులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు డాక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ సోమేశ్వరరావు , ఐ.ఈ.ఆర్.పి. లు ఎమ్. నాగ గోవింద్, ఆర్.నారాయణ రావు, ఆయా,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వేడుకోలు సన్మానోత్సవం ఎంపిటిసిల సేవలను మర్చిపోలేం ఎంపీపీ వసంత వెంకట్





మోమిన్ పెట్ విజేత ప్రతినిధి
ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవాన్ని ఎంపీపీ వసంత వెంకట్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు బుధవారం బికేఆర్ ఫంక్షన్ హాల్లో మూమెంట్లో ఆత్మీయ మండల పరిషత్ సభ్యుల వీడ్కోలు సమావేశం జడ్పిటిసి మండల పాలకవర్గ సభ్యులకు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ వసంత వెంకట్ జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలకు మండల స్థాయి అధికారుల సహకారంతో మండలాన్ని ఎంతో ముందుకు సాగించామని ఆయన అన్నారు ప్రతి ప్రజాప్రతినిధికి పదవి విరమణ తప్పనిసరి పదవిలో ఉన్నప్పుడే ప్రజలతో సన్నిహితంగా ఉండే

## ఏడుపాయల ఈఓ ను సన్మానించిన చైర్మన్ బాలాగౌడ్



అక్షరవిజేత, పాపన్నపేట
ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయ ఈవోగా నియామకమై బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బుధవారం ఈఓ డి కృష్ణ ప్రసాద్ ను ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు.
వేల్పూర్ మండలం కేంద్రానికి చెందిన కుంట గంగాధర్ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. వేల్పూర్ గ్రామానికి చెందిన నర్సాపూర్ మల్లయ్య కాలం చేయడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. గుండ్ల శ్యామ్ సుందర్ పెరాలసిస్ తో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. వేల్పూర్ మండలంలోని కుక్కునూరు గ్రామానికి చెందిన బి.ఆర్ ఎస్. పార్టీ నాయకులు బుల్లెట్ రాజేశ్వర్ తండ్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గాజపల్లి రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేల్పూర్ మాజీ సర్పంచ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం గ్రామంలో కుప్పకూలిన వైకుంఠధామం

### అధికారుల నిర్లక్ష్యమా

### ప్రజల సొమ్ము బూడిద పాలు



అక్షర విజేత వాజేడు
మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో 12 లక్షల వ్యయంతో 2019 సంవత్సరం నిర్మించిన వైకుంఠధామం చిన్న వర్షానికి కుప్పకూలిపోయింది ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ఉండాలని సదుద్దేశంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రతి మనిషి తన ఆఖరి మజిలీ చేరుకోవాలంటే స్మశాన వాటికలోమెరుగైనాసౌకర్యాలు ఉండా లని వైకుంఠధామం నిర్మించారు గత ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో గుత్తేదారు చేతివాటం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై మండల పంచాయతీ ఆఫీసర్ శ్రీకాంత్ నాయుడు ని చరవాణిలో వివరణ కోరగా ఆ వైకుంఠధామ నిర్మాణం నా హయాంలో జరగలేదు గత అధికారి ఉన్నప్పుడు జరిగింది నాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేశారు ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకొని బిల్లులు రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

## కానిస్టేబుల్ మహమ్మద్ ముస్తఫా సస్పెండ్

అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ముస్తఫా, కానిస్టేబుల్ క్రమశిక్షణ రాహిత్యంగా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ రాహిత్యంగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ నాగులు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం లక్ష్మాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ నాగులు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీల పదవీకాలం నేటితో పూర్తవుతున్న నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాగులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలం ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన నాయకుడు నాగులు అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కాకుండా పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, అధికార ప్రతినిధి రామచందర్ గౌడ్, కౌన్సిలర్ చిలుక గంగాధర్, దేమే యాదగిరి ,యూత్ విభాగం నాయకులు కుమార్ సాగర్, శ్రీధర్ రెడ్డి, దాకిస్వామి, బైరం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గెస్ట్ ఫ్యాకల్టీ నియమానికి డెమోలు ఇంటర్వ్యూలు




అక్షర విజేత / కొల్లాపూర్
కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ నియమానికి ఇదివరకు అప్లై చేసుకున్న అభ్యర్థులకు 04/07/24 గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ నాగర్ కర్నూల్ లో డెమోలు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది 7, పోస్టులకు త్రీ మెన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక జరుగును,పీహెచ్డీ, నెట్టు,సెట్, అభ్యర్థులు లేని పక్షంలో పీజీ అభ్యర్థులను పర్సంటేజీ బోధన అనుభవం ఆధారంగా ఎంపిక చేయబడును, కనుక తమ అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇటిక్యాల రామరాజు యాదవ్, తెలిపారు,

## బాసర త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయినా ఆణిముత్యాలు





అక్షర విజేత కొండపాక

కొండపాక మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఐఐఐటి బాసర కు సెలెక్ట్ అవడం జరిగింది. మట్టిలోని మాణిక్యంగా మెరిసిన వివిధ గ్రామాలకు చెందిన ఆణిముత్యాలు కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంన్నెండు, కొండపాక రెండు,మరి పడగా రెండు, మంగోల్ ఒకటి సీట్లు సాధించిన విద్యార్థు. బాసర ఐఐఐటి లో సీట్లు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అభినందించారు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు

## ఉద్యోగ విరమణ చేసిన పోస్టల్ ఉద్యోగి శ్రీనివాస్



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడుపోస్ట్ ఆఫీస్ లో భీమవరం శ్రీనివాసరావు తన ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని సహచర ఉద్యోగుల సమక్షంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పోస్టల్ సూపర్నెంట్ రవికుమార్ మధిర సభ డివిజన్ ఐపిఓ కోటేశ్వరావు హాజరై పూలదండ వేసి శాలువాతో సత్కరించి మాట్లాడుతూ గత 45 సంవత్సరములు తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ అందరితో స్నేహంగా మెలుగుతూ ఊరికి నేస్తం పోస్టుల ఉద్యోగులన్ని నిరూపించి అందరి మన్నలను పొందిన మానవతావాది భూక్య శ్రీనివాసరావు అని కొనియాడారు.కార్యక్రమంలో బనిగండ్లపాడు ఎస్ పి ఎం గోపాలకృష్ణ,భీమవరం బి పి ఎం శ్రీనివాస్ ,మామునూరు బిపిఎం సత్యనారాయణ, అదేవిధంగా వివిధ గ్రామాల పోస్టల్ జిడిఎస్ సిబ్బంది శ్రీనివాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు

విజేత

గురువారం జూలై 4,2024

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION



## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి. ఎస్ఐ




కృష్ణ మండలకేంద్రంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. అలాగే మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపుతే , రాష్ డ్రైవింగ్ చేస్తే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

అక్షరవిజేత, శ్రీశైలం,



లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతిస్వావి వారికిపంచామృ తాలతోనూ,ప లుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## ఈనెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల నాలుగవ తేదీ బీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ అన్నారు ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ నీటిలో జరిగిన అవకతవకలపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అలాగే ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో మూసి వేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అట్లాగే ప్రభుత్వ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలకు రేట్ కార్పొరేషన్ విచ్చలవిడిగా పర్మిషన్ లిస్ట్ సామాన్య ప్రజలకు చదువుకు దూరం చేస్తూ ప్రభుత్వం చేస్తుందని అలాగే ఏదైతే ప్రభుత్వ పాఠశాలలో పైన లేని ప్రేమ వాళ్ళ ఇచ్చే కమిషన్లకు కక్కృతి పడి ఎటువంటి సౌకర్యాలు లేకున్నా ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్ ఇస్తున్నారని అన్నారు అలాగే ఇప్పటివరకు పిల్లలకు స్కాలర్షిప్ ఇంతవరకు రాలేదు అలాగే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక కల్పించకుండా ఈ విద్యాసంస్థను ప్రారంభమైనది అన్ని సమస్యల పైన ఈనెల 4వ తేదీన అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో సంపూర్ణంగా మద్దతు తెలపాలని బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ భాస్కర్ జిల్లా కార్యదర్శి సుదర్శన్ జిల్లా నాయకులు గైని శ్రీకాంత్

## మండలం పరిషత్ సర్వ సభ సమావేశంలో హాజరైన ఎమ్మెల్యే .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

ఎంపీపీ , జెడ్పీటీసీ ఎంపిటిసి సభ్యులకు వీడ్కోలు ఆత్మీయ సన్మానించిన ఎమ్మెల్యే . ...

గద్వాల జిల్లా మల్దకల్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మరియు పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యను.

ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను 5వ సంవత్సరం పదవి పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలో 60 ఏళ్ల సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో సాధ్యమైన దని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలకు టాక్టర్ ను కేటాయించడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించాలని అని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ని నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీ లో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరఫున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.

పదేళ్లలో మల్దకల్ మండలం లో విద్యా వైద్య, రంగాలతో పాటు అన్ని రంగాల్లో కూడా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి ఎంపీపీ సర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ, అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని ఎప్పుడే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది.

ఇదేవిధంగా భవిష్యత్తులో గ్రామాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ.

నా పై ప్రజలు నమ్మకం ఉంచి నాకు ఎంపీటీసీగా గెలిపించి ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీగా ఎన్నిక అయినప్పటి నుండి మండల అభివృద్ధికి ప్రతి గ్రామంలోని అభివృద్ధికి నా వంతుగా మరియు ప్రభుత్వం ఎమ్మెల్యే సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు తోపాటు విద్యా వైద్య పైన ప్రత్యేక దృష్టి తో ఎమ్మెల్యే చొరవతో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది.

అదేవిధంగా గ్రామాలలో పలు అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్స్, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది దీనివల్ల ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.మండల అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులకు అన్ని వేళలో సహా సహకారాలు అందిస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు.

భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులకు కూడా అధికారులు ఇదే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సులభమైన పరిపాలన ప్రజలకు అందించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జెడ్పిటిసి మాట్లాడుతూ.అదేవిధంగా గ్రామాలలో పలు అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్స్, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది దీనివల్ల ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.మండల అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులకు అన్ని వేళలో సహా సహకారాలు అందిస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు.

భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులకు కూడా అధికారులు ఇదే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సులభమైన పరిపాలన ప్రజలకు అందించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జెడ్పిటిసి మాట్లాడుతూ.

నన్ను గెలిపించిన ప్రజలందరికీ మేలు చేయాలని ఎమ్మెల్యేసహకారంతో జడ్పీ నిధులతో, గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఏర్పాటు చేసే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది రాకుండా కాపాడుకోవడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది రాకుండా కాపాడుకోవడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, గట్టు ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ వీరన్న, %ూాూజూ% ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మండలం పార్టీ అధ్యక్షులు వెంటన్న, మాజీ సర్పంచులు, మండలం మాజీ సర్పంచులు అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, చక్రం రెడ్డి, అజయ్, తూం కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, మధు నాయకి నారాయణ, భాస్కర్ గౌడ్, పరుశురాముడు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన నిరుద్యోగ మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు




అక్షర విజేత / కొల్లాపూర్

కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎంపిక చేసిన 20 మంది యువ మహిళలకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార యూఏవి వారి సహకారంతో హైదరాబాదులో గత 13 రోజులుగా డ్రోన్ మరియు డ్రోన్ డేటా ప్రాసెసింగ్ జిఐఎస్ మ్యాపింగ్ డిజిపిఎస్ ల కోర్సుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నా విద్యార్థినిలకు తెలంగాణ రాష్ట్ర టూరిజం.ఎక్సైజ్.సంస్కృతిక మరియు పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నేడు హైదరాబాద్ రవీంద్ర భారతి లోని వారి చాంబర్లో డ్రోన్ లైసెన్స్ మరియు సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు,రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థి యువత మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నికల్ రంగాల వైపు దృష్టి పెట్టి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో రసాయనాలను పిచికారి చేసేందుకు డ్రోన్ల వినియోగం విరివిరిగా పెరిగిందని దీని దృష్టిలో పెట్టుకొని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార యూఏవి సహకారంతో ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియజేశారు శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ కూడా ప్రభుత్వపరంగా సహకారం అందేలా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ అడ్వైజర్ జిల్లెల సతీష్.తార యుఏవి, మేనేజింగ్ ఆపరేషన్స్.డ్రోన్ ట్రైనర్ డా.విజయ్ కుమార్.డ్రోన్.ట్రైనర్ శ్రీనాథ్.రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తల్లి కూతురు మృతి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం ఆసిఫాబాద్ కాగజ్ నగర్ మండలంగజ్జిగూడ గ్రామంలో గత రెండు రోజుల క్రితం కుటుంబ కలహాల వల్ల తల్లి ముగ్గురు కూతుర్లు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కాగజ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి తల్లి వనిత మృతి చెందగా.. బుధవారం కూతురు కూడా మృతి చెందడం జరిగింది. ఆసుపత్రికి చేరుకున్న కాగజ్ నగర్ రూరల్ సిఐ రంబాబు కేసును ధర్యాప్తు చేస్తున్నారు.

## హిమబిందును సన్మానించిన అతిథి అధ్యాపకులు

అక్షర విజేత సిద్దిపేట



సిద్దిపేట జిల్లా డిఐఈఓ హిమబిందును ప్రభుత్వ జూనియర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. జిల్లా డిఐఈఓగా హిమబిందు బాధ్యతలు స్వీకరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు దేవయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జిల్లా విజయ్, ఉపాధ్యక్షులు బాల్ లింగం, స్పోక్ పర్సన్ అజీమ్,సభ్యులు రేవంత్, అశోక్, రమణ చారి, ఉజ్మా పాల్గొని సన్మానించారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూలై 4,2024
హైదరాబాద్

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన-వసంత సాంబయ్య గౌడ్ దంపతులు జడ్పీ వైస్ చైర్మెన్,ఎంపీపీ,వైస్ ఎంపీపీ లకు సన్మానం




అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండల ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్,మాజీ ఎంపీపీ వసంత సాంబయ్య గౌడ్ వారి అనుచరులు చంద్రాయన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో బుధవారం చారకొండ మండల కేంద్రంలో జరిగిన పదవి విరమణ సభలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులుగా ఉండి వారు చేసిన అభివృద్ధిని,వారి చేసిన సేవలను కొనియాడారు.భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సోప్పరి పర్వతాలు,బాధగోని వీరయ్య గౌడ్,చిలికేశ్వరం శంకర్,రేపని రమేష్,సొప్పరి వెంకటయ్య, జమ్ముల పుష్మాల్,జమ్ముల బాలచంద్రి, చిలికేశ్వరం బాలస్వామి,బోదాసు నరసింహ, జమ్ముల శంకర్,బాధగొని వెంకటయ్య, వరికుప్పల కృష్ణయ్య,జె శంకర్,కోళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం కారణంగానే హాస్పిటల్ బెడ్లు తగ్గింపు

# ఏఐటీయుసి ఆరోపణ.



అక్షర విజేత, మధిర
మధిర నియోజకవర్గం స్థాయిలోని ప్రధాన హాస్పిటల్ అయినా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు గతంలో ఉన్న 30 పలకల నుండి 26 పడగల హాస్పటల్ కు కుదించడానికి వైద్యాధికారుల నిర్లక్ష్యమే కారణమని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ఆరోపించారు. మదిర కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పలకల తగ్గింపు విషయమై బుధవారం ఆయన హైదరాబాదులోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు వైద్య సదుపాయాల అందించడంతో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మదిరలోనే ప్రైవేట్ హాస్పటల్లో పని చేస్తూ ప్రభుత్వ ఆస్పటల్ నిర్లక్ష్యం చేస్తున్నారనటానికి ఈ బెడ్ల తగ్గింపే నిదర్శనం అన్నారు. సరైన సమయానికి రాకపోవడం, వైద్య విషయంలో నిర్లక్ష్యం వహించడం కారణంగానే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే రోగుల సంఖ్య తగ్గిందన్నారు. ఒకరు ఇద్దరు వైద్యులు మంచి సేవలు అందిస్తున్న మిగిలిన వారు బాధ్యతారహితంగా ఉంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మదిర శాసనసభ్యులు మల్లు బట్టి విక్రమార్కతో పాటు జిల్లా వైద్యాధికారులు ఉన్నత అధికారులు వీలైనంత త్వరగా ఈ విషయంపై విచారణ చేసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సేవలను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హలో మాదిగ చలో రవీంద్ర భారతి హైదరాబాద్ జూలై 7న సభను జయప్రదం చేయండి - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డిజిల్లా కమిటీ అధ్యక్షులు రూసేగం భూమయ్యమాదిగ ఆధ్వర్యంలో దండోరా రజితోత్సవాల కరపత్రం తేదీ - 07- 2024న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో విడుదల చేసినట్లు పత్రిక విలేకరులకు తెలియజేస్తున్నాం , ఈ కరపత్రం విడుదల కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు భూమయ్య హాజరైనారు వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో హలో మాదిగ చలో హైదరాబాద్ కు ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా మాదిగ దండోరా సీనియర్ నాయకులు , కార్యకర్తలు , విద్యార్థులు , మహిళలు , యువకులు , ఉద్యోగులు , కౌవులు రచయితలు , మేధావులు , కళాకారులు మరియు ఉప కులాలు సింధు , డక్కలి , మాస్టి , మోచి , సంగం బేడ బుడగ జంగాల , గోసంగి ప్రజలారా దండోరా 30 ఏళ్ల రజితోత్సవాలకు తరలి రావలసిందిగా కోరుతున్నాం , ప్రతి ఇంట్లో ఉన్న మాదిగ బిడ్డ దండోరా జండాలు ఎత్తిపెట్టి ఇంటింటా సంబరాలు జరుపుకుంటూ , మన డిమాండ్ ను గుర్తు చేసుకోవాలి జులై 7న రవీంద్ర భారతి లో జరిగే మాదిగ మృత వీరులను వారి కుటుంబాలను ఘనంగా సన్మానించుకోవడ%శీ%, సత్కరించుకోవడం జైలులో జీవితం అనుభవించిన వారిని నాయకత్వాన్ని అభినందిస్తాం , మెమెంటో, శాలువాతో సత్కరిస్తాం రవీంద్ర భారతిలో జరిగే సదస్సుకు వెయ్యి మంది డప్పులతో , డప్పు చప్పులతో దండోరా పాటలతో మాదిగ సాంస్కృతిక గీతాలను కళాకారులను కౌవులను వివిధ ప్రజా సంఘాలు గా రాజకీయ నాయకులుగా 30 సంవత్సరాలుగా సంఘానికి వెన్ను దన్నుగా నిలిచిన వారిచే ఉపన్యాసాలు ఉంటాయి, సాంస్కృతిక కళలను ఉప కులాల వారిచే సాంస్కృతిక కళలను ప్రదర్శించుకోవడం జరుగుతుంది కావున ప్రతి గ్రామానికి 10 మంది చొప్పున హైదరాబాదులో జరుగు దండోరా సదస్సుకు తరలి రావాల్సిందిగా వేడుకుంటున్నాం మరియు ప్రతి గ్రామంలో గ్రామ పండగలు జరుగుతా ఉన్నాయి గ్రామంలో పెద్దందర్ల పేద్దోస్తాను ఉంటుంది దళిత వర్గాలు కించపరిచి దూరం వెలివేస్తే ఊరుకునేది లేదు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య అన్నారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా, కుప్పియల జాన్ వెస్లీ మాదిగ, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కంతి పోచీరంమాదిగ, ఉమ్మడి జిల్లాల ఉపకుల అధ్యక్షులు పస్తం పరశురాం గారు జిల్లా అధికార ప్రతినిధి సుంకపాక చందు సీనియర్ నాయకులు భూమయ్య మాదిగ నియోజకవర్గ కార్యదర్శి సాయిలుమాదిగ మండల అధ్యక్షులురవీందర్ మాదిగ సీనియర్ నాయకులు మారుతి సార్ మాదిగ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ సాయిలు మాదిగ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు జై భీమ్ జై మాదిగ, జై జై మాదిగ ??

## గంజాయి విక్రయిస్తున్న ఇరువురి అరెస్ట్



అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :
నగరంలో ఎండు గంజాయి అక్రమ రవాణ, అమ్మకాలు కొనసాగిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు బుధవారం ఎక్స్ సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ స్వప్న తెలిపారు. నగరంలోని బైపాస్ వెళ్లే రోడ్డు మార్గంలో గల నిరంకారి సంత్ సింగ్ భవన్ ఎదురుగా గల ఖాళి స్థలంలో కొంత మంది వ్యక్తులు ఎండు గంజాయి అక్రమ రవాణ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించగా నగరానికి చెందిన ఇర్ఫాన్ ఖాన్, మహ్మద్ యూనుస్ అను ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6.103 కిలోల ఎండు గంజాయి లబించిందని అన్నారు. వారి ఇద్దరి బైక్ లను రవాణ కొరకు ఉపయోగించగా ఆ రెండు వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వారి ఇద్దరి వద్ద గల మూడు మొబైల్ ఫోన్ లను, 10,090 రూపాయలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇర్ఫాన్ ఖాన్ వద్ద 0.704 కేజీలు, మహ్మద్ యూనుస్ వద్ద 5.399 కేజీల గంజాయి లబించిందన్నారు. వీరిని అరెస్టే చేసి నిజామాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ స్టేషన్ కు తరలించామన్నారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్స్ డిప్యూటి కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు జరిపామన్నారు. ఈ దాడుల్లో పి అండ్ ఈఐ అధికారులు నర్సింహచారీ, పి అండ్ ఈఎస్ఐ హమీద్, బోజన్న, శివకూమార్, మంజూల, ఆశన్న, లక్ష్మణ్, రాజన్న, గంగారం పాల్గొన్నారు.

## నేడు డీకే అరుణ విజయోత్సవ ర్యాలీ





అక్షరవిజేత,మహబూబ్ నగర్ టౌన్:
మహబూబ్ నగర్ ఎంపీ గా డీకే అరుణ ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి సారిగా జిల్లా కేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. రేపు ఉ.11.30 గంటలకు ఎస్వీఎస్ కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభమై అన్నపూర్ణ గార్డెన్స్ వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించే అభినందన సభలో డీకే అరుణ

## గంజాయి మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం



అక్షరవిజేత, మధిర
మధిర ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో విద్యార్థులకు గంజాయి,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా,చెడు స్నేహాలు జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు ఆశించిన రీతిలో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని,భవిష్యత్తును చక్కదిద్దుకోవాలన్నారు.చేయూత మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రం డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెడు స్నేహాలు చేసి గంజాయికి అలవాటు పడి భవిష్యత్తును,ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. సదస్సులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కోట వెంకట్,కన్నెపోగు వెంకటేశ్వర్లు(కే.వీ.ఆర్),పిఎల్వి సుజాత,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొంకల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు




అక్షర విజేత,వడ్డేపల్లి
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం పరిధిలోని కొంకల గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ ను(ముదిరాజ్ భవనం) గౌరవ ఎమ్మెల్యే విజయుడు,వడ్డేపల్లి మండల మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అలాగే గ్రామంలో వడ్డెర కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ముదిరాజ్ సంఘం పెద్దలు, వడ్డెర సంఘ సోదరులు ఎమ్మెల్యే విజయుడు,మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులును పూలమాల, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఎంపీపీ రజితమ్మ, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, మత్స శాఖ జిల్లా అధ్యక్షులు గోపాల్, పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం, వడ్డెర సంఘం సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహేశ్వరంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి




అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొంటారు. (మహేశ్వరం మండల కేంద్రంలో)తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు "దొడ్డి కొమరయ్య " విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు.వేదిక:- మహేశ్వరం పోలీస్ స్టేషన్ దగ్గర, ఎమ్మార్వో ఆఫీస్ లైన్, మహేశ్వరం.కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొనాలని విజయవంతం చేయాలి



## ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

### ఎమ్మెల్యే బుయ్యనిమనోహర్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు
తాండూరు మున్సిపల్ పరిధిలో వార్డు నెంబర్ 14 లో ఎస్సీ కార్పొరేషన్ మరియు స్ఫూర్తి రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఎస్సీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు - సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ , స్థానిక కౌన్సిలర్ యం.ఎ బాంబినా , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోస్సేస్ గారు, వేణుగోపాల్ రెడ్డి స్ఫూర్తి రూరల్ డెవలప్మెంట్,స్థానిక కౌన్సలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలం అభివృద్దే నా లక్ష్యం

### జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల పరిధిలోని కేసితండా, ఆకన్పల్లి ,పోరండ్ల , సుభాన్పూర్, అయ్యవారిపల్లి, నల్లచెరువు తండా, పెద్దమ్మ తండా ,చిన్నతూప్ర ,అమీర్పేట్ గ్రామాలలో జిల్లా పరిషత్ నిధుల నుండి 87.1 లక్షలతో స్థానిక ఇన్చార్జ్ ఎంపీపీ సునీత ఆంధ్య నాయక్,ఎంపీటీసీలు అన్రెడ్డి సువర్ణ, రాయప్ప కుమారి,తో కలిసి శంకుస్థాపనలు చేసిన రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి,నాయకత్వంలో జిల్లా పరిషత్ కు మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. మండలంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఏదో ఒక చోట కొంత పని పెండింగ్ లో ఉంటుందని.. వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మహేశ్వరం మండలంలో సైతం తన నిధుల కింద పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచానని వారు తెలియజేశారు. మండలంలో ఏ చిన్న సమస్య ఉన్న వారి దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జెడ్పిలో ప్రత్యేక అధికారుల పాలన



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ జిల్లా పరిషత్ లో జెడ్పిపిటి, ఎంపిపి సభ్యుల పదవి కాలం బుధవారం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. 2019లో జెడ్పి కి ఎన్నికలు నిర్వహించగా జూలై 3, 2024 వరకు జెడ్పి చైర్మన్ గా దాదన్న గారి విఠల్ రావు పదవిలో కొనసాగారు. ఈ నెల 4 నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగానుంది.

# కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం

### పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

### ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి





అక్షర విజేత ,తాండూరు
వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం కోటపల్లి వ్యవసాయ మార్కెట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అధ్యక్షతన కోటపల్లి సమీపంలోని బుగ్గాపూర్ డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా గడ్డ కింది అంజయ్య, వైస్ చైర్మన్ గా నారాయణరెడ్డి తో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సిద్ధం చేసిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడుతున్న కాంగ్రెస్కు ప్రజలు అధికారంలోకి తెచ్చుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్ల కారణంగా సామాన్య నిరుపేద దళితులకు పాలించే అవకాశం దక్కుతుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని రాష్ట్రంలో రైతులు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం భరోసా ఇస్తుందన్నారు. అనంతరం పేదింటి ఆడపడుచుల కుటుంబాల్లో కళ్యాణకాంతులు ఇంకెందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగానే కోటపల్లి సమీపంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ బుగ్గపూర్ లో కోటపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కోటపల్లి పోలీస్ స్టేషన్ కు , ధరూరు సిఐ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను కేటాయించేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## అందరి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

### మండల పరిషత్ పాలకమండలికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ అధ్యక్షురాలు చందన ప్రశాంత్ రెడ్డి






అక్షరవిజేత, పాపన్నపేట
అందరి సహకారంతో పాపన్నపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని పాపన్నపేట ఎంపీపీ అధ్యక్షురాలు పి చందన ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. పాపన్నపేట ఎంపీపీ కార్యాలయ మొదటి అంతస్తులో సమావేశ మందిరాన్ని, కార్యాలయ గదులను ఎంపీపీ చందన ప్రారంభించారు. మండల పరిషత్ పాలక మండలి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు అభినందన సభలో ఎంపీపీ అధ్యక్షులు చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశానని మండలంలోని ప్రతి గ్రామ గ్రామ పంచాయతీలలో, మారుమూల గ్రామాల్లో రూర్బన్ నిధులు, ఇతరత్రా గ్రాంట్స్ తో కోట్లాది రూపాయల నిధులతో పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ లు, త్రాగునీటి వసతి సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. వివిధ శాఖల గ్రాంట్ల ద్వారా కూడా ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు ఏర్పడినా, ప్రజల ఓట్లతో గెలిచిన తాను ప్రజలకు జవాబు దారి అనే సంకల్పంతో ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పెద్ద ఎత్తున నిధులను సమీకరించుకొని అభివృద్ధి పథంలో నడిపామన్నారు. మండలంలో విద్యను పటిష్టపరిచేందుకు విస్తృత చర్యలు తీసుకున్నామని, త్వరలో కొన్ని పాఠశాలలకు సైన్స్ పరికరాలను కూడా అందజేయబోతున్నట్లు చందన ప్రశాంత్ రెడ్డి వివరించారు. రాజకీయాలకు అతీతంగా మండలంలో అందరికీ సంక్షేమ ఫలాలను అందించామని, మండల పరిషత్ లో ప్రతిపక్ష ఎంపీటీసీల కూడా అధికారపక్ష ఎంపీటీసీలతో సమానంగా నిధులను కేటాయించామని ఎలాంటి వివక్ష చూపలేదని పేర్కొన్నారు. అభివృద్ధి తదితర విషయాల్లో తనకు సహకరించిన ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులకు ఇతర ప్రజాప్రతినిధులకు ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులకు ప్రజలకు వారధిగా పనిచేసి, సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజా ప్రతినిధులకు చిరస్థాయిగా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి వివరించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపి మండల అధ్యక్ష పదవికి వన్నెతెచ్చిన చందనా ప్రశాంత్ రెడ్డి సేవలను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రశంసిస్తూ కొనియాడారు. ప్రజా జీవితంలో ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకొని, మచ్చలేని నాయకురాలిగా చందన ప్రశాంత్ రెడ్డి సేవలందించడం గర్వించదగ్గ విషయమని కొనియాడుతూ అభినందించారు. ఈ సమావేశంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ పాండురంగారెడ్డి, ఎంఈఓ నీలకంఠం,ఎంపీపీ ఉపాధ్యక్షులు జి విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగన్న గారి మల్లప్ప, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, పాపన్నపేట సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం, డిసిసిబీ మాజీ డైరెక్టర్ పి మోహన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ లు జీవన్ రెడ్డి, కె నర్సింలు గౌడ్, పార్శి నర్సింలు, ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, పి వసంత శ్రీనివాస్ రెడ్డి, తదితర ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కుమ్మరి జగన్, టీ గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్ రావు, వ్యాఖ్యాత అంజా గౌడ్, ఏఈ గోపాల్, పంతులు భూమయ్య, ఎల్ జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జులై 4 విద్యాసంస్థల బంద్ కు పిలుపు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని, కావున కోమురం భీం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ కు సహకరించాలని కాగజ్ నగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ కోరారు. వారు మాట్లాడుతూ నీట్పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చసమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ కోరారు. వారు మాట్లాడుతూ నీట్పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు..

